వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
బుధవారం14, డిసెంబర్, 2022 16 పేజీలు

## వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డులో స్థానం దక్కించుకున్న కిషన్ నాయక్



16లో..

మహబూబాబాద్,ప్రభాతవార్త: గత నాలుగు దశాబ్ధాలుగా చేస్తున్న సామాజిక సేవలను గుర్తించి బికె టాలెంట్ మరియు ఎంటర్‌టైన్‌మెంట్, ఇండియా వారు ఇటీవల కురుక్షేత్ర హర్యానాలో ఈ నెల 8న నిర్వహించిన కార్యక్రమంలో వివిధ కళాకారులలో నైపుణ్యత కలిగిన సామాజిక సేవ, విద్య వైద్య, కూచిపుడి నాట్య, నృత్య వివిధ కళారంగాలలో వివిధ రాష్ట్రాలలో ఉన్న నిష్ణాతులైన వారిని గుర్తించి

## ధృవపత్రాల జారీలో డిజిటల్.. కీలకం

**పారదర్శకత కోసమే డిజిటల్ కీ అమలు**

**ప్రజలకు తప్పనున్న ఎదురుచూపులు**

**ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్ :** గ్రామాల్లో అభివృద్ధి పనులు, పన్ను వసూలు, జనన, మరణ ధృవపత్రాల జారీ.. ఇలా ఏ చిన్న పనిచేయాలన్నా గ్రామపంచాయతీలో కార్యదర్శుల పాత్ర కీలకం. ఇప్పటికే ఆయా గ్రామపంచాయతీలకు కంప్యూటర్, ఇంటర్నెట్ సౌకర్యాలను ప్రభుత్వం అందజేసింది. అందులో భాగంగానే అన్ని పారదర్శకంగా జరగడం కోసం డిజిటల్ కీ విధానాన్ని అమలు చేసింది. గతంలో జనన, మరణ ధృవపత్రాల కోసం ప్రజలు కార్యాలయాల చుట్టూ రోజుల తరబడి తిరిగేవారు. కానీ అలాంటి ఇబ్బందులు లేకుండా ఇప్పుడు డిజిటల్ 'కీ' ద్వారా ఆ సేవలు అమలయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.

2లో..




## ప్రణాళికాబద్ధంగా ధాన్యం కొనుగోలు చేయాలి

ములుగు, ప్రభాతవార్త : జిల్లాలో ప్రణాళికాబద్ధంగా ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య అన్నారు. కలెక్టర్ తన బాంబర్లో అదనపు కలెక్టర్ వై.వి గణేష్ తో కలిసి వానాకాలం 2022-23 సంవత్సరానికి సంబంధించి ధాన్యం కొనుగోలు పై సంబంధిత అధికారులతో మంగళవారం సమీక్షించారు. రైతులు పండిస్తున్న ధాన్యాన్ని మద్ధతు ధరపై ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని జిల్లాలో నవంబర్ మాసం ధాన్యం సరఫరా జరుగుతుంని, వీటిని ఎప్పటికప్పుడు కొనుగోలు చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసామని కలెక్టర్ అన్నారు.



16లో..

జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య

## మూడు రోజుల్లో నివేదికను సమర్పించాలి

నర్సంపేట, డిసెంబర్ 13, ప్రభాతవార్త జిల్లాలో జరుగుతున్న పోడు భూములు సర్వే వివరాలను మూడు రోజులలో సమర్పించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. మంగళవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో పోడు భూములపై సంబందిత అధికారులతో సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పోడు భూముల సర్వేను పారదర్శకంగా పూర్తి చేయాలని మూడు రోజులలో గ్రామ సభల నిర్వాహణ చేపట్టి నివేదికలపై సమీక్షా నిర్వహించాలని అదేవిధంగా డివిజన్ లెవల్ కమిటీ నివేదికలను అప్పజెప్పాలన్నారు.



16లో..

## అభివృద్ధి పనుల్లో జాప్యం జరగొద్దు



16లో..

**అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కె. శశాంక**

మహబూబాబాద్, ప్రభాతవార్త: అధికారులు అభివృద్ధి పనుల్లో జాప్యం చేయకుండా త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని రామచంద్రాపురంలో నిర్మిస్తున్న వైకుంఠధామం, రైల్వే స్టేషన్ సమీపంలో నిర్మిస్తున్న కూరగాయల మార్కెట్ నిర్మాణం, సిగ్నల్ కాలనీ ప్రాంతంలో

## గ్రామాల అభివృద్దే ధ్యేయంగా పనిచేయాలి



16లో..

జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : గ్రామాల అభివృద్దే ధ్యేయంగా సిబ్బంది పనిచేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ మినీకాన్ఫరెన్స్ హాల్‌లో గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులపై అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.

## దళితబంధును లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి



జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : ప్రతీ లబ్ధిదారుడు దళితబంధు పథకాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని సమాజంలో ఉన్నతస్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లాలో అమలవుతున్న దళితబంధు పథకంపై సమీక్ష సమావేశం అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌తో కలిసి ఆయన నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 185యూనిట్లు మంజూరు చేయడం జరిగిందని, అందులో దాదాపుగా 90శాతం గ్రౌండింగ్ పనులు పూర్తిచేసుకుని వ్యాపారాలు కొనసాగిస్తున్నారని చెప్పారు. మిగిలిన యూనిట్లు పాడిపరిశ్రమకు సంబంధించినవి వెంటనే పూర్తి చేయాలని ప్రత్యేక అధికారులను ఆదేశించారు. లబ్ధిదారుడు పొందుతున్న వ్యాపార లాభాల వివరాలు ఎప్పటికప్పుడు విజయగాథలు నిర్వహించాలని అన్నారు. లబ్ధిదారుడు దళితబంధు పథకంను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని సమాజంలో ఉన్నతస్థాయికి ఎదిగేందుకు వారికి అవగాహన కల్పించాలని అన్నారు. లబ్ధిదారుడు గత పరిస్థితి దళితబంధు పొందిన తరువాత అతని యొక్క స్థితిగతులను సిబ్బంది పర్యవేక్షించాలని ఎట్టి పరిస్థితుల్లో లబ్ధిదారుడు నష్టపోకుండా ఉండేందుకు అన్నిచరనయలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఎస్సీ కార్పోరేషన్ ఈడీ డాక్టర్ వెంకన్న, డీపీవో వసంత, డీఏవో వినోద్‌కుమార్, హార్టికల్చర్ ఆఫీసర్ లత, జీఎం ఇండస్ట్రీస్ రమేష్,ఏపీడీ నూరుద్దీన్, నర్సయ్య, దళితబంధు ప్రత్యేకాధికారులు పాల్గొన్నారు.

## ధృవపత్రాల జారీలో డిజిటల్ 'కీ'లకం

(మొదటి పేజీ తరువాయి..)

జనన, మరణ ధృవపత్రాల జారీలో అవకతవకలకు చోటివ్వకూడదనే మంచి ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం 'డిజిటల్ కీ' విధానాన్ని అమలులోకి తీసుకురానుంది. మీ సేవ కేంద్రాల్లో ధరఖాస్తు చేసుకున్న తరువాత డిజిటల్ కీ లాగిన్ ద్వారా పంచాయతీ కార్యదర్శులు చూస్తారు. దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో విచారణ చేపట్టి డిజిటల్ సంతకం చేస్తారు. దరఖాస్తును మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సంబంధిత ఆపరేటర్లు ఆన్‌లైన్‌లో ధృవపత్రాన్ని నిక్షిప్త పరుస్తారు. తదనంతరం దరఖాస్తుదారులు మీ సేవ కేంద్రాలలో ధృవపత్రం సులభంగా పొందవచ్చు.

**ధృవపత్రాల జారీలో జాప్యం లేకుండా...**

డిజిటల్ సంతకాల విధానంతో జనన, మరణ ధృవపత్రాల జారీలో అధికారుల జాప్యానికి ఇక తెరపడనుంది. పంచాయతీ కార్యదర్శులు జనన, మరణాలు తప్పనిసరిగా నిర్ణీత సమయంలో నమోదు చేయాల్సి ఉంది. ఆన్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించిన తరువాత మాత్రమే కార్యదర్శి డిజిటల్ సంతకం చేయాల్సి ఉంటుంది. ధృవపత్రాల కోసం దరఖాస్తు చేసుకుని రోజుల తరబడి పంచాయతీ కార్యాలయం, అధికారుల చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండదు. ధృవపత్రం సిద్ధమవ్వగానే దరఖాస్తులను పేర్కొన్న సెల్‌ఫోన్ నెంబర్‌కు సంక్షిప్త సందేశం వస్తుంది. నేరుగా మీ సేవ కేంద్రాలకు వెళ్లి ధృవపత్రం తీసుకుంటే సరిపోతుంది. ఇప్పటి వరకు ఉన్న పాత విధానంలో రికార్డుల్లో రాసి దాని ప్రకారం చేతిరాతతో పత్రాలు ఇచ్చేవారు. ఈ నేపథ్యంలో ప్రజాప్రతినిధుల అండతో పలువురు అధికారులు ప్రలోభాలకు లొంగి జనన, మరణ ధృవపత్రాలతో జారీ చేసిన ఘటనలు ఉన్నాయి. ఇప్పుడు 'డిజిటల్ కీ' అమలు చేయడం ద్వారా ఇలాంటి అక్రమాలకు చెక్ పెట్టనున్నారు.

## అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

కలెక్టర్ క్రిష్ణ ఆదిత్య



ములుగు, డిసెంబర్ 13, ప్రభాతవార్త : అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ క్రిష్ణ ఆదిత్య అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశం మందిరంలో మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో మినీ డైరీ యూనిట్ల కింద పాడి పశువులు ఎంపిక చేయబడిన ప్రతిపాదనలు పంపించాలని తెలిపారు. జిల్లాలో నెట్ వర్క్ సిగ్నల్స్ లేని ఏరియాలను గుర్తించి ప్రతి ఏరియాలో సిగ్నల్స్ వచ్చేలా ప్రతిపాదనలు పంపించాలని అన్నారు. జిల్లాలో చేప పిల్లలు చెరువులో సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కమ్యూనిటీ పరంగా చేపల వృత్తిదారులకు సూచనలు చేయాలని ఆదేశించారు. గత వర్షాలలో గోదావరి ముప్పు ప్రాంతంలో వరదలో మునిగిన గృహాల వివరాలు నమోదు తో కూడిన జాబితా సమర్పించాలని ఎంపీడీఓలను ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ కూతాటి రమాదేవి, జడ్పీ సీఈఓ ప్రసూనారాణి, ఎస్సీ కార్పోరేషన్ ఈడీ తుల రవి, డిసిఎస్ఓ టి. అరవింద్ కుమార్ రెడ్డి, ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్ భాగ్యలక్ష్మీ, ఎంపీడీఓలు ఇక్బాల్, ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్, స్పెషలాఫీసర్‌లు పాల్గొన్నారు.

## ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులు పెండింగ్‌లో లేకుండా చూడాలి

అసాంఘిక కార్యకలాపాలపై దృష్టి సారించాలి

భూపాలపల్లి ఎస్పీ సురేందర్‌రెడ్డి



గణపురం, డిసెంబర్ 13, ప్రభాతవార్త

ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులు పెండింగ్‌లో లేకుండా చూడాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సురేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం గణపురం పోలీస్‌స్టేషన్‌ను సందర్శించి పోలీస్ రికార్డులు, పిఎస్ నిర్వహణ, ఎఫ్ఐఆర్ ఇండెక్స్ రికార్డులను పరిశీలించారు. ప్రజలకు సిబ్బంది అందిస్తున్న సేవలను ఎస్ఐ అభినవ్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సిబ్బంది అందరూ సాంకేతిక పరిజ్ఞానంపై తప్పక అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదులకు తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని, బాధితులతో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని, పాత నేరగాళ్లపై నిఘా పెట్టాలని, ఎవరి వర్టికల్లో వారు సమర్థవంతంగా విధులు నిర్వహించాలని సిబ్బందికి ఆదేశించారు. డయల్ 100కు వచ్చే కాల్స్ వచ్చిన సమయంలో తప్పనిసరిగా స్పందించాలని, సంఘటన స్థలంకు చేరుకుని బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ పీఎస్ తనిఖీలో భూపాలపల్లి డీఎస్పీ రాములు, చిట్యాల సీఐ పులి వెంకట్, సీసీ ఫసియొద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే క్రాసింగ్‌కు రూ. 67కోట్లు డిఫాజిట్

**కెనాల్‌పై రైల్వే బ్రిడ్జిల నిర్మాణానికి చర్యలు**

**రైల్వే రీజినల్ మేనేజర్‌తో ఇరిగేషన్ అధికారుల చర్చలు**



ఖమ్మం, డిసెంబర్ 13, ప్రభాతవార్త : ఇరిగేషన్ కెనాలపై రైల్వే బ్రిడ్జిల నిర్మాణానికి రూ. 67కోట్లు డిపాజిట్ చేసినట్లు నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ బి శంకర్‌నాయక్ తెలిపారు. సికింద్రాబాద్ సౌత్‌జోన్ రైల్వే రిజినల్ మేనేజర్ అభయ కుమార్‌గుప్తా ఖమ్మం పర్యటనకు వచ్చిన సందర్భంగా రైల్వే కార్యాలయంలో ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. డోర్నకల్ నుంచి మణుగూరు వెళ్ళే మార్గంలో పోచారం గ్రామం సమీపంలో అదే విధంగా చాట్ల మండలం బుద్దారం సమీపంలో 2రైల్వే బ్రిడ్జిలా నిర్మాణానికి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ చీఫ్ ఇంజనీర్ డిపార్ట్‌మెంట్ చీఫ్ ఇంజనీర్ శంకర్‌నాయక్ విజ్ఞప్తి చేశారు. ఈ బ్రిడ్జిల నిర్మాణానికి అవసరమైన నిధులను ఇప్పటికే డిపాజిట్ చేసినట్లు వెల్లడించారు. 346561కిలోమీటర్ 37-559కిలోమీటర్ మైలురాయి వద్ద కెనాల్‌పై పై ఓవర్ రైల్వే బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టాలని కోరారు. రైల్వే రీజినల్ మేనేజర్ ఏకే గుప్తా స్పందిస్తూ వచ్చే సంవత్సరంలోగా పనులు పూర్తి చేస్తామని, ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళిక బద్దంగా పనులు వేగవంతం చేస్తామని తెలిపారు. సంబంధిత ఏజన్సీలకు పనులు దక్కిన వెంటనే నిర్మాణ పనులు చేపడతామని తెలిపారు. 14వ ప్యాకేజీ కింద ఈ పనులు జరగనున్నాయి. రైల్వే రీజినల్ మేనేజర్‌ను కలిసిన వారిలో ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ చీఫ్ ఇంజనీర్ శంకర్‌నాయక్, ఎస్ఇ నర్సింగరావు, ఈఈ శ్రీనివాసచార్యులు, డీఈలు కిషోర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ మోడల్‌తోనే దేశానికి మేలు

**-దేశానికి కేసీఆర్ నాయకత్వం అవసరం**

**ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు**

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్13: దేశానికి సీఎం కేసీఆర్ నాయకత్వం అవసరమని తెలంగాణ మోడల్‌తోనే దేశానికి మేలు జరుగుతుందని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన మంగళవారం న్యూఢిల్లీలో కేసీఆర్ చేతుల మీదుగా ప్రారంభానికి సిద్దంగా ఉన్న బీఆర్ఎస్ కేంద్ర కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా "ప్రభాతవార్త"తో మాట్లాడారు. దేశ రాజకీయాల్లో కీలక మలుపుకు పునాదిపడిందని, తెలంగాణ వేదికగా భవితవని సమగ్ర సమ్మిళిత అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్‌తో మరో ప్రస్థానం మొదలైందన్నారు. అబ్‌కీ బార్ కిసాన్ సర్కార్ అనే నినాదం భారత రాష్ట్ర సమితి నినాదం అన్నారు. భారత రాజకీయ యావనికపై కొత్త ధృవతార వెలిసిందన్నారు. కొత్త జాతీయ పార్టీ ఏర్పాటైందన్నారు. 21 యేళ్ల అనుభవం, 60 లక్షల మంది సుశిక్షులైన సైనికులు కలిసి దేశం కోసం నడుం బిగించిందన్నారు. ఏవిధంగానైతే తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకున్నామో అదే విధంగా దేశాన్ని బాగుచేసుకునేందుకు సీఎం కేసీఆర్ పిలుపు ఇచ్చిన సంగతి తెలిసిందే అన్నారు. యావత్ జాతిని ఏకం చేసి దేశానికి ముందుకు తీసుకెళ్లే నాయకుడు కేసీఆర్ మాత్రమేనని, సీఎం కేసీఆర్‌తోనే దేశ అభివృద్ధి సాధ్యమని ఆయన అన్నారు.

**రైతు సమస్యలపై మంత్రిని కలిసిన బీసీ సంఘం నాయకులు**



బూర్గంపహాడ్ ప్రభాతవార్త: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం ఇరవెండి గ్రామంలో ఉన్న తుమ్మల ఎత్తిపోతుల పథకం మోటార్లు చెడిపోవడం వల్ల 3 సంవత్సరాలుగా రైతులు కష్టాలు ఎదుర్కొంటున్నారు. ఆ సమస్య తీర్చమని బీసీ సంఘం తరపున ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రికి వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు టిఆర్ చందర్, జిల్లా అధ్యక్షులు మహంకాళి రామారావు, ఉపాధ్యక్షుడు మెండే చంద్రశేఖర్, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఆరూరి

**హసన్ పర్తి ప్రభాతవార్త డిసెంబర్ 13:**
గ్రేటర్ వరంగల్ 65వ డివిజన్ పరిదిలోని సుబ్బయ్యపల్లి గ్రామానికి చెందిన పుట్ట రాహుల్ 94వేలు, రాజమణి కి 28వేల రూపాయల విలువగల చెక్కుల పంపిణీ వారి కుటుంబాలకు ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం గ్రామ ప్రజలను కలిసి అభివృదిపై విచారణ చేసి అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట మండల ప్రజలు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## 29వ రోజు మండల పూజ మహోత్సవం



**నర్సంపేట, డిసెంబర్ 13, ప్రభాతవార్త**
నర్సంపేట పట్టణం యందు మంగళవారం శ్రీశ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప దేవాలయం నందు సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవ శంకర్ గుప్తా కార్యనిర్వహణలో 29వ రోజు మండల పూజ మహోత్సవంలో అన్నదాతలుగా బండారి దామెదర్-విజయలక్ష్మి,కొండ రంగనాద్-కృష్ణవేణి, వేములపల్లి సంతోష్-మాధవి, మిడిదొడ్డి బాబురావు-పద్మ, కొంతం శ్రీనివాస్ రెడ్డి-అరుణ(ఖానాపూరం హైదరాబాద్) కంచు రవి-మంజుల(కుమారుడు శశిప్రీతం పట్టినరోజు సందర్భంగా) పర్ష హిమ-గిరిష్ (పుట్టినరోజు సందర్భంగా మేనమామ దాపల శ్రీనివాస్ సుమలత) లు ఆలయం నుండి నూతన వస్త్రాలు స్వీకరించి స్వామివారికి శిరస్సు పై నైవేద్యం శరణు ఘోష శరణాలతో స్వామివారికి నైవేద్యం సమర్పిస్తూ మాలదరస్వములకు బిక్ష వడ్డించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాదారపు చంద్రశేకర్ గుప్తా, శ్రీరాం ఈశ్వరయ్య, బాల్నె సర్వేశం, శ్రీరాముల శంకరయ్య, భూపతి లక్ష్మీనారాయణ, బీరం రవీందర్ రెడ్డి, పుల్లూరి కపిల్ స్వామి గౌడ్, పాలడుగుల రాంబాబు, కార్తీక్, పూల శ్రీధర్, గురుస్వాములు, ఆలయ సిబ్బందితో పాటు గుమస్తా దేశి రాము, సాయి, సుమన్, గోపి పాల్గొన్నారు.

# ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## ఎమ్మార్పీఎస్ జాతీయ కమిటి వర్కింగ్ అధ్యక్షులు వెంకన్న మాదిగ



**ఎల్కతుర్తి ప్రభాతవార్త డిసెంబర్ 13:**
ఈ నెల 19న జరిగే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ కమిటి వర్కింగ్ అధ్యక్షులు వెంకన్న మాదిగ పిలుపు నిచ్చారు. మండల కేంద్రంలో మంగళ వారం ఏర్పాటు చేపిన సమావేశంలో ఆయన ముఖ్య అతిదిగా పాల్గొని మాట్లాడుతూ జాతీయ కమిటి పిలుపు మేరకు చలో ఢిల్లీ కార్యక్రమానికి కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనాలని అన్నారు. 28 సంవత్స రాలుగా లో ఎమ్మార్పీఎస్ ఎ.బి.సి.డి వర్గీకరన ఉద్యమం చేస్తుందని కేంద్రంలో ఉన్న అధికార పార్టీ మెడలు వంచి వర్గీకరణ సాదించు కోవాలని అన్నారు. వర్గీకరణ జరిగితే మాదిగలకు హక్కులు మాదిగలకు ఉపకులాలకు అన్ని రంగాల్లో న్యాయంతో పాటు వాటా దక్కుతుందని అన్నారు. ఢిల్లీలో పాల్గొని విజయ వంతం చేయాలని కుల అభివద్దికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

## ఆర్ఐలు అంకితభావంతో విధులు నిర్వర్తించాలి

### -జీడబ్ల్యూఎంసీ డిప్యూటీ కమిషనర్ అనిసుర్ రషీద్

### -ఆర్ఓ, ఆర్ఐలతో సమావేశం



**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**
ఆర్ఐలు అంకితభావంతో విధులు నిర్వర్తించాలని జీడబ్ల్యూఎంసీ డిప్యూటీ కమీషనర్ అనిసుర్ రషీద్ అన్నారు. జీడబ్ల్యూఎంసీ కమీషనర్ ఆదేశాల మేరకు మంగళవారం ప్రధాన కార్యాలయంలో ఆయన డీసీ జోనాతో కలిసి రెవెన్యూ అధికారులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా బదిలీలపై నియమింపబడిన ఆర్ఐలు చిత్తశుద్ధితో పనిచేస్తూ సిటీజన్ చార్టర్‌ను పక్కాగా అమలు చేయాలని, నిర్దిష్ట గడువులోగా ఫైళ్ల క్లియరెన్స్ చేపట్టడంతో పాటు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వినతులు పరిష్కరించాలని తెలిపారు. వచ్చే మార్చి నాటికి వంద శాతం పన్నులు వసూలు చేయాలని, అందుకు ప్రణాళిక బద్ధంగా ఆర్ఐలు ప్రతి రోజు ఉదయం 8 గంటలకు క్షేత్రస్థాయిలో విధుల్లో ఉండాలని ఆర్ఓలు నిత్యం పర్యవేక్షించాలని సూచించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమీషనర్ జోనా, ఆర్ఓలు సుదర్శన్, షహజాది బేగం, యూసుఫ్ ఉద్దీన్, శ్రీనివాస్, ఆర్ఐలు, తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో కత్తితో విన్యాసం చేసిన వ్యక్తులు అరెస్ట్

### వరంగల్ ఇంతెజార్ గంజ్ ఇన్స్పెక్టర్ డి.మల్లేష్ యాదవ్



**వరంగల్ క్రైం ప్రభాతవార్త డిసెంబర్ 13**
వరంగల్ డివిజన్ పరిదిలోని దేశాయిపేటలో గతరాత్రి మద్యం మత్తులో కత్తితో విన్యాసం చేసిన ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు వరంగల్ ఇంతెజార్ గంజ్ ఇన్స్పెక్టర్ డి.మల్లేష్ యాదవ్ తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో సిఐ మాట్లాడుతూ మద్యం మత్తులో కత్తితో విన్యాసం ఇద్దరు వ్యక్తులు చేస్తున్నట్లు సమాచారు వచ్చిందని సమాచారం రాబడంతో సంబందిత అదికారులు వెల్ల అదుపులోకి తీసుకున్నామని అన్నారు. స్థానికులు ప్రయానికులు భయబ్రాంతులకు గరి అయ్యారని, ఇలాంటి సంఘటనలు జరిగితే వందకు సమాచారం ఇవ్వాలను లేదా స్థానిక పోలీసులకు తెలపాలని సూచించారు. ఈ సమావేశంలో ఎస్సై ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## పందుల పెంపకం దారులతో ప్రత్యేక సమావేశం

**కొత్తగూడెం మున్సిపాలిటీ, డిసెంబర్ 13 - ప్రభాతవార్త:**
కొత్తగూడెం మున్సిపల్ కార్యాలయంలో పందుల పెంపకందారులతో సమీక్షా సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి అధ్యక్షతన జరిగిన సమావేశంలో కమిషనర్ జి.రఘు మాట్లాడుతూ... పట్టణంలో పందులు విచ్చలవిడిగా తిరగడం వల్ల వీధులు అపరిశుభ్రంగా తయారవుతున్నాయని, ప్రజల ఆరోగ్యానికి హానికరమని అన్నారు. వివిధ వ్యాధులు సంభవించే అవకాశం ఉందని, పందుల పెంపకం దారులు అందరూ ప్రత్యామ్నాయ చర్యలు చూసుకోవాలని సూచించారు. పందుల కోసం ప్రత్యేకంగా షెడ్లను ఏర్పాటు చేసుకొని బయట తిరుగకుండా తగిన చర్యలు చేపట్టాల్సిందిగా తెలియజేశారు. పట్టణంలోని పందుల పెంపకందారులు అందరూ పురపాలక సంఘ ఆదేశాలను తప్పనిసరిగా పాటించాల్సిందిగా లేనిచో చట్ట రీత్యా తగిన చర్యలు తీసుకోబడునని ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజర్ ఎల్‌వీ సత్యనారాయణ, మున్సిపల్ శానిటరీ జవాన్లు పాల్గొన్నారు.

## కరాటే ఛాంపియన్‌షిప్‌లో త్రివేణి విద్యార్థుల విజయకేతనం

**లక్ష్మీదేవిపల్లి, జనవరి 13 - ప్రభాతవార్త:**
అశ్వాపురంలో జరిగిన ఇంటర్ స్టేట్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో త్రివేణి విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శిం చారు. ఇంటర్నేషనల్ షోటోకాన్ కరాటే డు అసోసియేషన్ ఆఫ్ ఇండియా నిర్వహించిన ఈ పోటీల్లో సబ్ జూనియర్ కటా ఛాంపియన్ విభాగంలో శ్రీసాయి మనోజ్ఞ, రాంచరణ్, శ్రీహర్ష, సిద్దార్థ మొదటి స్థానాన్ని, శ్రీమాన్ రెండవ స్థానాన్ని సాధించారు. వీరిని డైరెక్టర్లు గొల్లపూడి వీరేంద్ర చౌదరి, జగదీష్, సీఆర్‌వో కాట్రగడ్డ మురళీకృష్ణ, ప్రిన్సిపాల్స్ వైవీ సురేష్, శ్రీనివాస్‌సింగ్, కిడ్స్ వైస్ ప్రిన్సిపాల్ పాల్గొని అభినందించారు.

# సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

**ములకలపల్లి, డిసెంబర్ 13 ప్రభాతవార్త :**
ములకలపల్లి మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం జరిగిన సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది. ఎంపీపీ మట్ల నాగమణి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో పలు శాఖల అధికారులు తమ తమ ప్రగతి నివేదికలను ప్రజాప్రతినిధులకు చదివి వినిపించారు. ఈ సమావేశంలో కోఆప్షన్ సభ్యులు జబ్బార్, ఎంపీటీసీ నూపా సరోజినిలు మాట్లాడుతూ ఆదివాసీలకు సంబంధించిన పోడు భూముల సర్వే సకాలంలో చేపట్టలేదని, సర్వే చేసిన సమయంలోనూ ఫారెస్టు అధికారులు సంతకాలు ఎందుకు పెట్టలేదని సంబంధిత శాఖ



డీఆర్‌వో రామును నిలదీశారు. దీనికి ఆయన సమాధానమిస్తూ ఈ విషయం తన దృష్టికి రాలేదని, ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళతామని చెప్పగా ఎంపీపీ మాట్లాడుతూ అలా అయితే సమావేశానికి మీరెందుకు వచ్చారంటూ నిలదీశారు. సమావేశంలో ప్రతి అధికారి వచ్చినప్పుడే ఆ సమస్య పరిష్కారమవుతుందని ఎంపీపీ అధికారు లకు సూచించారు. మండల పశువైద్యాధికారి రామకృష్ణ మాట్లాడుతూ రైతులకు సంబంధించిన పశువులకు వైద్యం చేయించుకోవాలంటే తీవ్ర అవస్థలు పడుతున్నారని, రైతుల పశువులకు వారంలో ప్రతి సోమవారం పశువులకు వైద్యశిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని, వైద్యం అవసరమైన పంచాయతీని గుర్తించి ఈ శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన ప్రజాప్రతినిధులకు సూచించారు. ఎంపీడీవో చిన్న నాగేశ్వరరావు, ఎంపీవో లక్ష్మయ్య, ఏవో కరుణామయి, వైస్ ఎంపీపీపుల్లారావు, ఆర్ఐ తారాచంద్, సర్పంచ్‌లు, పాల్గొన్నారు.




## నూతన కమిటి ఎన్నిక

*పరకాల, డిసెంబర్ 13, ప్రభాతవార్త*



పరకాల మండల మొబైల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్ఎన్‌రావు గార్డెన్‌లో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా బొట్ల రవిసామ్రాట్, ప్రధాన కార్యదర్శిగా గండ్ర శ్రీనివాస్‌రెడ్డి, గౌరవ అధ్యక్షునిగా పల్నాటి సతీష్, సహకార్యదర్శిగా కందుకూరి గిరిప్రసాద్, ఉపాధ్యక్షులుగా మారపల్లి ప్రభాకర్, సంఘ పురుషోత్తం, ధర్న సునీల్ కుమార్, ప్రచార కార్యదర్శి నాగేంద్ర, జూపాక ప్రదీప్, కోశాధికారులు దాసరి వెంకటేశ్వర్లు, బలబద్రుల శ్రీకాంత్, కార్యవర్గ సభ్యులు మనోజ్, రాజు, రాహుల్, అజయ్, ప్రవీణ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం సెల్‌పాయింట్ అసోసియేషన్ పరకాల నూతన అధ్యక్షులు బొట్ల రవి సామ్రాట్ మాట్లాడుతూ మొబైల్ షాపు యజమానులకు ఎలాంటి సమస్యలు వచ్చిన అందరికి అందుబాటులో ఉండి మొబైల్ షాపుల అభివృద్ధికి తోడ్పడుతానని అన్నారు. పరకాల మండల మొబైల్ షాపుల యజమానులను తాపై నమ్మకం ఉంచి అధ్యక్షునిగా నన్ను నియమకానికి సహకరించిని వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## నిరుపేదలకు వరం సీఎం సహాయనిధి

*రాయపర్తి, డిసెంబర్ 13, ప్రభాతవార్త*



సీఎం సహాయనిధి నిరుపేదలకు వరం లాంటిదని ఎంపిపి జినుగు అనిమిరెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకరర్రావు ఆదేశాల మేరకు మంగళవారం మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఆవరణంలో వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులు టీ.యాకయ్య 39000, పి.రాజు 90000, రమాదేవి/ శ్రీనివాస్ 44000, జీ కిషన్ 60000, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మండల రైతుబంధు అధ్యక్షుడుఆకుల సురేందర్‌రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, జిల్లా నాయకులు వజన రాణి, పార్టీ ఉపాధ్యఓఉలు ఎండి. నయీమ్, రాయపర్తి, సర్పంచ్ గారే నర్సయ్య, ఎంపిటిసి బిల్లా రాధిక, సుభాష్‌రెడ్డి, పెర్కవేడు సర్పంచ్ చిన్నాల తార శ్రీరాజబాబు, ఎంపిటిసి బండి అనూష రాజబాబు, కొత్తూరు సర్పంచ్ అనూష రాజాబాబు, కొత్తూరు సర్పంచ్ కందికట్ల స్వామి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి ఉస్మాన్, దొమ్మాటి సుభాష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ముద్రబోయిన సుధాకర్, ప్రధాన కార్యదర్శి చందు రామ్ పాల్గొన్నారు.

## జర్నలిస్టుల నివాస గృహాల నిర్మాణ పనులను పరిశీలించిన ఆర్డీవో

*రాయపర్తి, డిసెంబర్ 13, ప్రభాతవార్త*

రాయపర్తి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు నిర్మిస్తున్న నివాస గృహాలను వరంగల్ ఆర్డీవో మహేందర్‌జీ మంగళ ˇవారం పరిశీలించారు. ఈ కార్య క్రమంలో తహసీల్దార్ కుసుమ సత్య నారాయణ, సర్పంచ్‌లు గారే నర్సయ్య, కర్ర సరిత రవీందర్‌రెడ్డి, ఎంపిటిసి బిల్లా రాధిక సుభాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కూలీలతో పరేషాన్!

- చుక్కలంటుతున్న కూలీల ధరలు
- ఒక్కో రోజుకు కూలీకి రూ.300 ఇవ్వాల్సిందే
- కూలీల కొరతతో పెరిగిన డిమాండ్
- ఇతర ప్రాంతాల నుంచి తరళించినందుకు ఆటోవాలాలకు అదనం
- లబోదిబోమంటున్న అన్నదాతలు



*పరకాల- ప్రభాతవార్త:*

పరకాల డివిజన్ వ్యాప్తంగా గ్రామాలలో రైతు కూలీలు అన్నదాతలకు చుక్కలు చూపిస్తున్నారు. చేతిక అందిన పత్తి పంటలో పత్తి తీతకు గ్రామాల్లో కూలీలకు డిమాండ్ బాగా పెరిగిపోయింది. డివిజన్ వ్యాప్తంగా పరకాల, నడికూడ, ఆత్మకూరు, దామెర, శాయంపేట తదితర ప్రాంతాలలో అన్నదాతలు ఈ సంవత్సరం పత్తి పంటను సాగు చేశారు. ఈ నేపథ్యంలో ఈ దఫా సమృద్ధిగా వర్షాలు కురవడంతో అన్నదాతలకు పత్తి పంట మొదటిలో కొంచెం ఇబ్బందిగా అనిపించిన సరైన సమయానికి వర్షాలు పడడంతో పత్తి పంట దిగుబడి పెరిగింది. తెల్లబంగారాన్ని చూసి రైతన్న ఈ ఏడైనా చేసిన అప్పులు తిరిపోతాయని మురిసిపోతున్న తరుణంలో నోటి కాడి కూడు భూమి మీద పడ్డట్లు అన్నదాతలు అయోమయ స్థితిలో ఉన్నారు. పత్తి తీసేందుకు రైతు కూలీల దగ్గరికి వెళ్తే ఒక్క రోజు కూలీకి రూ. 300 డిమాండ్ చూస్తున్నారు. అయినా సరే డబ్బులు ఇచ్చి పత్తి తీయించుకునేందుకు రైతన్నతలు ఒక అడుగు ముందుకు వేసినప్పటికి దినసరి కూలీలతో మాత్రం పోటీ పెరిగింది. దీంతో రైతు కూలీ పత్తి తీసేందుకు ఓ రైతు పొలానికి వెళ్లాలంటే పది రోజుల ముందుగానే డబ్బులు ఇవ్వాలని కూలీలు డిమాండ్ చేస్తున్నారు. ఇదే అదనుగా చేసుకున్న ఆటోవాలాలు సైతం అన్నదాతలకు చుక్కలు చూపిస్తున్నారు. తమ ఆటోలలో కూలీ తీసుకురావాలంటే ఒక్కో కూలీకి రూ.30 ఇవ్వాలని, అదే దూరపు ప్రాంతాల నుంచి రావాలంటే మరి కొంత అదనంగా అడుగుతున్నారు. పత్తి తీసేందుకు కూలీలు సుమారు 40-60 కిలో మీటర్ల వరకు ప్రయాణం చేస్తున్నారు. ఆటోలు, ట్రాక్టర్లు, టాటా ఏసీలలో రైతు కూలీలు పత్తి తీసేందుకు వలసలు వెళ్తున్నారు. ఉదయం 11గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకే పని చేసి 300 రూపాయలు కూలీ తీసుకోవడంతో అన్నదాతలకు మూడు రోజుల్లో అవ్వాల్సిన పని ఏడు రోజులు గడిచినా పూర్తి కాకపోవడంతో పత్తిపై రైతుకు వచ్చే లాభం మొత్తం కూలీలకే పెట్టాల్సి వస్తుంది.

**కూలీలకు భారీగా తరళిస్తున్న ఆటోవాలాలు....**

గ్రామాల్లోని కొంత మంది కూలీలు గ్రూపులుగా ఏర్పడుతున్నారు. వీరికి ఆయా గ్రామాల్లో ఆటో వాలాలుఎ సహకరిస్తున్నారు. ఒక్కో ఆటోలో 20 నుండి 30మంది కూలీలను గ్రూపులుగా తరళిస్తూ ఆటో యజమానులు నేరుగా రైతులను సంప్రదించి పత్తి తీసేందుకు కూలీలు కావాలంటే ఒక్కో కూలీ వెంబడి 20 నుండి 30 రూపాయలు ఇస్తే మీ పొలం వద్దకు తీసుకువస్తామని రైతన్నలతో ముందుగా ఒప్పదండం చేసుకున్న తర్వాత వారం రోజులకు రైతు పొలంలో కూలీలను పని చేసేందుకు తీసుకువస్తున్నారు. ఇలా ఒక్కో ఆటో వాలా రోజుకు కూలీలు మాట్లాడుకున్న కిరాయి 12 వందల నుండి 15 వందలు తీసుకుంటూ అదనంగా రైతన్నలతో ఒక్కొక్కరికి 30 చొప్పున మరో వెయ్యి రూపాయలు సంపాదిస్తున్నారు. ఈ భారమంతా రైతుల నెత్తినే పడుతుండటంతో రైతులు లబోదిబోమంటున్నారు. పత్తి పంట దిగుబడి వచ్చిందని రైతులు సంతోషం వ్యక్తం చేస్తుంటే మరో వైపు కూలీ ఖర్చులు వారిని బెంబేలెత్తిస్తున్నాయి.

# ఇక్కడ ఇండ్లే పెంట కుప్ప!

**రోడ్డు అద్దంలానా?!**

**పరకాల పురపాలక అందం చూడరండి!**



*పరకాల- ప్రభాతవార్త:*

పరకాల పురాపాలక సంఘం పరిధిలోని కొన్ని కాలనీలలోని ఇండ్లు చెత్తాచెదారంతో నిండుకుండలా ఉంటాయి. ఆ ఇంటి ఆ ఇంటి పరిసర ప్రాంతాలు పెంట కుప్పల విలసిల్లుతుంటాయి. ఆర్అండ్‌బి శాఖలోని రహదారులకు సైడు డ్రైనేజీలు లేవు. ఇది పంచాయతీరాజ్ శాఖ అధికారుల తీరు. అయితే రాష్ట్ర ప్రభుత్వం ఆ శాఖలోని రహదారులకు సైడు డ్రైనేజీలు లేవు. ఇది పంచాయతీరాజ్ శాఖ అధికారుల తీరు. అయితే రాష్ట్ర ప్రభుత్వం ఆ శాఖల అధికారులకే పూర్తి పెత్తనం ఇచ్చి రోడ్లను అద్దల్లా తీర్చిదిద్దడానికి తర్పీదు ఇవ్వడం పెనుకు పెత్తనం ఇవ్వడం లాంటిదేనని పలువురు కాలనీ వాసులు విమర్శిస్తున్నారు. రండి పరకాల పురపాలక సంఘం పరిధిలోని రోడ్ల అందం చూడారండి అంటూ పిలుపునిస్తున్నారు. పరకాల మేమజర్ గ్రామపంచాయతీగా ఉన్న కాలం నుంచి లోతట్టు ప్రాంతాలు అభివృద్ధినికి నోచుకోలేదు అంచలంచలుగా ఎదిగి పురపాలక సంఘం అయ్యింది. ఎమ్మెల్యేలు, మారారు. కేవలం లోతట్టు ప్రాంతాల జనంను ఓటు బ్యాంకుగానే పరిగణిస్తున్నారు. ఆ ప్రాంతాలలో లోతట్టు ప్రాంతాలలో సైడు డ్రైనేజీలు లేక నివాసాల్లోకి వరద నీరు చేరుతున్న నివారణ చర్యలు శూన్యం, ఏదో వర్షాకాలంలో ఆయా వార్డుల ప్రజా ప్రతినిధులతో కలిసి వచ్చి కమీషనర్ సందర్శించి పోవడం తప్ప తన సమర్ధతను చాటిన దాఖలాలు లేవు. తన కూర్చుని కాపాడుకోవడం తప్ప ఆయా సకల అధికారులంతా ఇంతేనని లోతట్టు ప్రాంత సదుపాయాలు లేని నివాసస్థులు ఆరోపిస్తున్నారు. ఇలాంటి అధికారులతో రోడ్లు ఎలా అద్దంలా ఉంటాయని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 2009 సంవత్సరం నుంచి 2022 వరకు జరగని అభివృద్ధి రాబోయే సార్వత్రిక ఎన్నికల పది నెలల కాలంలో సైడు డ్రైనేజీలు రోడ్లు అద్దంలో మారుతాయా? అని నిలదీస్తున్నారు. తెలంగాణ ఆచరిస్తోంది దేశం. అనుసరిస్తోంది. హామీలు తప్ప ఆచరణ ఏదీ? అని ఆయా ప్రాంతాల వాసులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



వారు వార్డు మెంబర్ల స్థాయి నుంచి కౌన్సిలర్ స్థాయికి ఎదిగినపప్పటికి కనీసం మురికి నీటి కాలువలను ఒక్కసారి కూడా శుభ్రపరిచింది లేదని వారు అంటున్నారు. ఇప్పటికీ చాలా

# ప్రజల మనిషిపై విమర్శలా ..?

- అనైతిక పొత్తులు, చీకటి ఒప్పందాలు పెట్టుకుని కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తారా ..?
- కాంగ్రెస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ కమిటీ




*భద్రాచలం, ప్రభాతవార్త :*

భద్రాచలం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరెళ్ళ నరేష్ అధ్యక్షతన పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్ మాట్లాడుతూ .. నాలుగు సంవత్సరాల కాలం సోయి లేకుండా నిద్రపోయి నిన్ననే మేల్కొన్న సీపీయం పార్టీ హుటాహుటిన ఒక సమావేశం ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీని, శాసనసభ్యులు పొదెం వీరయ్యను విమర్శించే స్థాయి కానీ, అర్హత కానీ లేదని ధ్వజమెత్తారు. విధి విధానాలు లేకుండా నడిచే పార్టీ సీపీయం అని, పైకి సిద్ధాంతాల ముసుకువేసుకుని, మొన్నటికి మొన్న జరిగిన మునుగోడు ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీకి అమ్ముడుపోయి తొత్తుగా మారిన పార్టీ సీపీయం కాదా ...? అని ప్రశ్నించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సరెళ్ళ నరేష్ మాట్లాడుతూ .. సీపీయం పార్టీ కాంగ్రెస్ పార్టీపై, శాసనసభ్యుడు పొదెం వీరయ్యపై మాట్లాడిన మాటల్లో ఒక వంతు కూడా నిజం లేదన్నారు. ఎమ్మెల్యే వీరయ్య ప్రజల తరుపున మాత్రమే కాకుండా సీపీయం పార్టీ తరుపున కూడా పోరాడి సీపీయం మాజీ శాసనసభ్యులు సున్నం రాజయ్య, కుంజ బొజ్జిల స్మారక స్థూపాల ఏర్పాటులో భద్రాచలం పంచాయతీ శాఖ, పోలీసు శాఖలు నిర్మాణంలో ఉన్న వాటిని తొలగిస్తే అధికారులతో దెబ్బలాడి ఆ స్మారక స్థూపాలను దగ్గర ఉండి మరి నిర్మించారని, అంటే మీ నాయకుల స్థూపాలు ఏర్పాటు చేయడం కూడా మీకు ఇష్టం లేకనే విమర్శలు చేస్తున్నారా అని ప్రశ్నించారు. దళిత బంధు విషయంపై ఎమ్మెల్యే సిఫార్సు అవసరం లేదని విమర్శలు చేస్తున్నారు కానీ గతంలో సున్నం రాజయ్య శాసనసభ్యులుగా ఉన్నప్పుడు సీపీయం నేతలు వారి నాయకుల కొంతమంది పేర్లు ఎమ్మెల్యే లెటర్‌పై రాసి ఇచ్చి డబుల్‌బెడ్‌రూం ఇండ్లను సీపీయం నాయకులకు, కార్యకర్తలకు ఇప్పించుకోలేదా అని ప్రశ్నించారు. శాసనసభ్యుడు వీరయ్యకు మాత్రం దళిత బంధు విషయంలో సిఫార్సు ఉండకూడదా .. ఇదే మీరు చెప్పే న్యాయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్లపుదుర్గాప్రసాద్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు చింతిరేల రవికుమార్, మాజీ గ్రంధాలయ చైర్మన్ బోగాల శ్రీనివాస్‌రెడి, బంధం శ్రీనివాస్‌గౌడ్, జిల్లా ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ సర్పంచ్ సోడె చలపతి, సరెళ్ళ వెంకటేష్, ప్రదీప్, రాము, అల్లాడి పౌల్‌రాజ్, ఏ.వీ.రావు, ప్రసాద్, సతీష్, పందాల సరిత, తుమ్మల రాని, పుట్ట జానకీరాని, కుమారి తదితరులు పాల్గొన్నారు.

# నిత్యం ప్రజా సమస్యలపై పోరాడిన పార్టీ సిపిఐనే

- అధికారం లేకపోయినా కమ్యూనిస్టులు బ్రతికే ఉంటారు
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు



*భద్రాచలం క్రైం, ప్రభాతవార్త:*

భారత కమ్యూనిస్టు పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గ కౌన్సిల్ సమావేశం భద్రాచలంలోని అక్షయ్ ఫంక్షన్ హాల్‌లో జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకోజు సునీల్‌కుమార్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ.. నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటాల ద్వారా పార్టీని విస్తృత పరచాలని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని వర్గాల ప్రజల హక్కుల కొరకు పోరాడిన చరిత్ర సిపిఐ దని, కమ్యూనిస్టులు అధికారంలో ఉన్న లేకపోయినా బ్రతికే ఉంటారని భుర్జువా పార్టీలు అధికారం లేక పోతే విలవిలాడుతారని అదే కమ్యూనిస్టులకు భుర్జువా పార్టీలకు తేడా అని అన్నారు. తెలంగాణలో ఏదో ఒక గొడవలు సృష్టించి, రాష్ట్రంలో ఆదివాసులు సాగుచేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు తక్షణమే ఇవ్వాలని, సర్వేల పేరుతో కాలయాపన చేయకూడదని, రేంజర్ శ్రీనివాస్‌రావు హత్యను ఖండిస్తున్నామని, సమాజంలో హత్యలకు తావు లేదని అన్నారు. ఆ పేరుతో ఆదివాసీ, గొత్తి కోయల గ్రామాలు ఖాళీ చేపించడం సరైన పద్ధతి కాదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఆసరా ఫించన్లు డబల్‌బెడ్ రూములు మంజూరు చేయాలని, రేషన్ కార్డులు మంజూరు చేయాలని, వివిధ ప్రజా సమస్యలపై ఈనెల 21న రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన జయప్రదం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. దేశంలో నరేంద్ర మోదీ సర్కార్ అన్ని ప్రభుత్వంగా సంస్థలను అమ్ముకానికి పెట్టిన ప్రజా స్వామ్యానికి మరింత ప్రమాదం పొంచి ఉందని, కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు పట్టణాల్లో గ్రామాల్లో మతోన్మాద పోకడలను దేశ వ్యాప్తంగా భాజపా విధానాలను ఎండగడుతూ విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని అన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే.సాబీర్ పాషా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావులపల్లి రాంప్రసాద్, బోల్లోజు అయోధ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి బ్రహ్మం, ముత్యాల విశ్వనాథం, సారయ్య, పుల్లారెడ్డి, కల్లూరి వెంకటేశ్వరరావు, వై.శ్రీనివాసరెడ్డి, రావులపల్లి రవికుమార్, గుత్తుల సత్య నారాయణ, నరాటి ప్రసాద్, చంద్ర నరేంద్రకుమార్, చంద్రగురి శ్రీనివాసరావు, యార్లగడ్డ భాస్కరరావు, దేవరకొండ శంకర్, కమటం వెంకటేశ్వర్లు, ఎల్లయ్య, మున్నా, లక్ష్మీకుమారి పాల్గొన్నారు.

# జాతీయ అవార్డు గ్రహీత జ్యోత్స్నకు ఎంపీ నామా అభినందన



*కొత్తగూడెం, డిసెంబర్ 13 - ప్రభాతవార్త:*

అశ్వారావుపేట మండలం ఉట్లపల్లి గ్రామ సర్పంచ్ సాధు జ్యోత్స్న చేసిన సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి ఢిల్లీలోని భారతీయ దళిత్ సాహిత్య అకాడమీ వారు నేషనల్ విరంగన సావిత్రి బాయి పూలే నేషనల్ ఫెలోషిప్ అవార్డు 2022ను అందజేశారు. ఈ సందర్భంగా మంగళవారం ఢిల్లీలోని బీఆర్ఎస్ లోక్‌సభా పక్ష నేత, ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు నివాసంలో ఎంపీని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ నామా, అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావుతో కలిసి సాధు జ్యోత్స్నను శాలువ కప్పి సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కనకమేడల సత్యనారాయణ, టెలీకాం అడ్వైజరీ కమిటీ సభ్యులు చిత్తారు సింహాద్రి యాదవ్, వైరా మండల పార్టీ అధ్యక్షుడు బాణాల వెంకటేశ్వర్లు, గుళ్లపూడి హరికృష్ణ, నామా సేవా సమితి సభ్యుడు పాల్వంచ రాజేష్, చీకటి రాంబాబు, తాళ్లూరి హరీష్‌బాబు, రేగళ్ల కృష్ణప్రసాద్, దుద్దుకూరి రాజా, గొడ్డేటి మాధవరావులు పాల్గొన్నారు.



## ఆదివాసీలను అభివృద్ధికి దూరం చేయడమే మావోయిస్టు పార్టీ ప్రధాన లక్ష్యం

**- ఓఎస్డీ సాయిమనోహార్**

*కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 13 - ప్రభాతవార్త*



తెలంగాణ - ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతాల్లో నివసించే ఏజెన్సీ ఆదివాసీ ప్రజల అభివృద్ధే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను అడ్డుకుంటూ అభివృద్ధి నిరోధకులుగా మారి వారికి అన్యాయం చేస్తున్నది మావోయిస్టు పార్టీ కాదా అని ఓఎస్డీ టి.సాయిమనోహార్ తెలిపారు. విద్య, వైద్యం, రోడ్లు లాంటి సౌకర్యాలు ఏజెన్సీ ప్రాంత వాసులకు అందితే తమకు మనుగడ ఉండదని అభివృద్ధి పథకాల కోసం ఉపయోగిస్తున్న సామాగ్రిని, వాహనాలను ధ్వంసం చేయడం తగలబెట్టడం చేస్తున్నది మావోయిస్టు పార్టీ మాట వినని అమాయక ఆదివాసీ గిరిజనులను కిరాతకంగా చంపుతుంది ఎవరు.? వారి కుటుంబాలు, పిల్లలు అనాథలుగా మారడానికి కారణం అవుతుందని మావోయిస్టులు కాదా.? పీఎల్‌జీఏ అని పేరు పెట్టుకొని అసాంఘిక కార్యకలాపాలకు అమాయకపు ఆదివాసీలను తమ స్వార్ధ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటుందని మీరు కాదా.? ఇన్ని సంవత్సరాలుగా వీరు చేస్తున్న అకృత్యాల వల్ల ఆదివాసీలకు మావోయిస్టు పార్టీ ద్వారా నష్టమే జరిగింది తప్ప ఎలాంటి అభివృద్ధి జరగలేదని, వారోత్సవాల పేరుతో తెలంగాణ - ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతాల్లోని ఆదివాసీల నుంచి డబ్బులు, నిత్యావసరాలను బలవంతంగా దోచుకొని విలాసవంతమైన జీవితాలను గడుపుతున్న మావోయిస్టు నాయకులారా ఒక సారి ఆత్మ విమర్శ చేసుకోండి. తుప్పు పట్టిన, పనికి మాలిన మీ సిద్ధాంతాల ద్వారా ఎలాంటి ఉపయోగం లేదని గ్రహించి, ఇప్పటికైనా లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిసి ప్రశాంత జీవితాన్ని గడపాలని కోరుతున్నాము.

## రూ. 3,150కోట్లు ఇస్తేనే ఉపకారంకు మోక్షం

**ఖమ్మంలో పీడీఎస్‌యు ఆధ్వర్యంలో వందలాదిమంది విద్యార్థులతో ఛలో కలెక్టరేట్**

*ఖమ్మం, డిసెంబర్ 13, ప్రభాతవార్త :*



విద్యార్థులకు పెండింగ్ స్కాలర్‌షిప్ ఫీజు రియింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని ప్రభుత్వ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పీడీఎస్‌యు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఛలో కలెక్టరేట్ పిలుపులో భాగంగా పెవిలియన్ గ్రౌండ్ నుండి మయూరి సెంటర్, పాత బస్టాండ్, బాబూరావు పెట్రోల్ బంక్, పాత ఎల్‌ఐసీ ఆఫీస్, జడ్పీ మీదుగా కలెక్టరేట్ వరకు ప్రదర్శన నిర్వహించి జడ్పీ ఎదుట ధర్నా చేశారు. అనంతరం డిమాండ్‌తో కూడిన వినతిపత్రాన్ని అడిషనల్ కలెక్టర్ మదుసూదనరావుకి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ విద్యార్థుల ఉపకారవేతనాలు, బోధన ఫీజుల బకాయిలు రూ. 3,150కోట్లు, 20220-21, 2021-22విద్యా సంవత్సరాలకు కలిపి ప్రభుత్వం చెల్లించాల్సిన మొత్తమిది ఒక్క రూపాయి విడుదల చేయకుండా విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల కోర్సు పూర్తిఅయి రెండేళ్ళు గడుసునతన్నా బోధన ఫీజులు విడుదల కాకపోవడంతో డిగ్రీ, పీజీ యజమాన్యులు ధృవీకరణ పత్రాలు ఇవ్వడం లేదని, ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక అభివృద్ధి నిదులున్నప్పటికి బకాయిలు చెల్లించకుండా విద్యార్థులను వేధిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ వసతి గృహాలు, కేజీబీవీలు, గురుకులాల్లో చదివే విద్యార్థులకు పెరిగిన దరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచి నాణ్యమైన ఆహారం అందించేటువంటి దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనార్టీ విద్యార్థుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న సవతి తల్లి ప్రేమను వీడనాడాలని ప్రభుత్వ విద్యారంగ సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం చొరవ తీసుకోవాలని లేనటువంటి పక్షంలో పీడీఎస్‌యు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు. పీడీఎస్‌యు ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు, సతీష్, దీపిక, ఖమ్మం డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు సతీష్, వీరబాబు, శివ, నవ్య, మౌనిక, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

# పంట మార్పిడితో రైతన్నలకు అధిక లాభాలు

**వ్యవసాయాధికారుల సూచనతో అధిక దిగుబడులు**



**నల్లబెల్లి, డిసెంబర్ 13, ప్రభాతవార్త**

నిత్యం ఒకే రకరమైన పంట వేయకుండా తరుచు పంట మార్పిడి చేయడం వల్ల రైతన్నలు అధిక దిగుబడులు తెచ్చుకొని లాభం గడించవచ్చని జిల్లా వ్యవసాయాధికారి ఉషాదయాల్ రైతులకు సూచించారు. మండలంలోని కన్నారావుపేట గ్రామంలో పంట నమోదు సర్వే వెరిఫికేషన్‌లో భాగంగా వివిధ పంట క్షేత్రాలను ఆమె ఆకస్మి కంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పత్తి పంటను డిసెంబర్ చివరి వారంలో తొలగించి వేయాలని తద్వారా గులాభి రంగు పురుగు ఉధృత్తిని నివారించవచ్చన్నారు. పత్తి మొదళ్లను తొలగించిన తర్వాత కుప్పలుగా వేసి తగలబెట్టకుండా ఇట్టి మొక్కలను రోటివేటర్‌తో ముక్కలు ముక్కలుగా చేసి నేలలో కలిసి సేంద్రీయ కార్బనంగా మారి భూసారం పెరుగుతుందన్నారు. పత్తి పంటను తొలగించిన తర్వాత ఆరుతడి పంటలను వేసుకోవాలని ఆమె సూచించారు. వరికోత కోసిన అనంతరం కొయ్యకాల్లను, మొదల్లను, ఎండుగడ్డిని దహనం చేయకూడదని అలా దహనం చేయడం వల్ల భూమిలో ఆరోగ్యం క్షీణించి నెలలో ఉన్న మేలు చేసే సూక్ష్మ క్రిములు మిత్ర పురుగులు చనిపోయి భూసారం క్షీణిస్తుంద న్నారు. దీని వల్ల వాయుకాలుష్యం పెరిగే అవకాశం ఉందన్నారు. ప్రస్తుత మిరప పంటలో రసం పీల్చే పురుగుల నివారణ కోసం నీలి రంగు అట్టాలు, తెలుపు రంగు అట్టాలు, పసుపు రంగు అట్టాలు, జిటురు అట్టాలను పంట క్షేత్రంలో ఏర్పాటు చేసుకోవా లని అదేవిధంగా తామెర పురుగు నివారణ కోసం వేపనూనె ఎకరాకు లేదా పిప్రోనిల్ 40 గ్రామాలు సయాన్‌ట్రానిల్ ప్రోన్ 200 మిల్లీ లీటర్లు, స్పైనటోరియం 200 మిల్లీ లీటర్లు వ్యవసాయాధికారుల సూచన మేరకు పిచికారి చేయాలని పిచికారి చేసే టప్పుడు ఆకు పై భాగం, క్రింది భాగం నెల తడిచే విధంగా చూడాలని ఆమె సూచించారు. దీంతో పాటు వ్యవసాయాధికారుల సూచన మేరకు పంట సాగు చేయడం వల్ల అధిక దిగుబడులు, భూసా రం పొందవచ్చని ఆమె సూచించారు. వీరి వెంట స్థానిక సర్పంచ్ తంగెళ్ల నిర్మల రవీందర్‌రెడ్డి, ఎన్‌ఎఫ్‌ఎస్ ఎం కన్సల్టెంట్ సారంగం, ఏఇవో భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యకరమైన పశుసందపను పెంపొందించుకోవాలి



**ఖానాపురం, డిసెంబర్ 13, ప్రభాతవార్త**

రైతులు ఆరోగ్యకరమైన పశుసంపదను పెంపొందించుకోవాలని విజయ డైరి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఇరుకు దేవేంద్రరావు అన్నారు. మంగళవారం మండలంలోని ధర్మారావుపేట గ్రామంలో విజయడైరి సహకారంతో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ వరంగల్, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశా వ్యాధి నివారణ, చికిత్స శిబిరం ఏర్పాటు చేసి అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని సర్పంచ్ వెన్ను శృతి, పూర్ణచందర్, ఎంపిటిసి బీ.విజకర్, డిఎల్‌డిఏఈవో రఘు బాబు, విజయడైరీ డీడీ ప్రదీప్ ప్రారంభించారు. ఈ శిబిరానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన దేవేంద్రరావు పాల్గొని మాట్లాడుతూ పశువైద్య సేవలను వినియోగించుకోవాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో ఈ శిభిరంలో ఎదకు రాని చూడి కట్టని, గర్భకోశ వ్యాధి సోకిన పశువులకు చికిత్స చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పశువైద్యధికారులు డా. ఎస్ శ్రీలక్ష్మి, డా.జె.మంజిలాల్, డైరి చైర్మన్ వీ.వీరాస్వామి, విజయడైరి ఇంచార్జి మేనేజర్ బి.రాజ్‌కుమార్, గోపాలమిత్ర సూపర్వైజర్ ఎండి. జహంగీర్, ఇంటాస్, ప్రతినిధి బుచ్చయ్య, యాదవ్, గోపాలమిత్రులు లక్ష్మినారాయణ, నర్సింహచారి బి. లక్ష్మణ్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## బాదిత కుటుంబాలకు బియ్యం పంపిణి



**చెన్నారావుపేట, డిసెంబర్ 13, ప్రభాతవార్త**

మండల కేంద్రం చెన్నారావుపేటలో బాదిత కుటుంబాలకు బిఆర్‌ఎస్ నాయకులు మంగళవారం బియ్యం పంపిణి చేశారు. గ్రామానికి చెందిన పున్నం లచ్చులు మరో మహిళా ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందారు. ఈ మేరకు విషయం తెలుసుకున్న టిఆర్‌ఎస్ మండల యువ నాయకులు కంది కృష్ణచైతన్య వారి మృతిపట్ల విచారం వ్యక్తం చేసి బాదిత కుటుంబాలను పరామర్శించి తనవంతు సహాయంగా 50 కిలోల చొప్పున బియ్యాన్ని పంపిణి చేసి వారికి మనోధైర్యం కల్పించారు. వీరి వెంట జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు ఎండి.రఫి, బిఆర్‌ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు కందకట్ల సాంబయ్య, జున్నుతుల శ్రీధర్‌రెడ్డి, పరకాల కొమురయ్య, ఎండి.బాషు, భద్రయ్య, సతీష్, నర్సయ్య తదితరులు ఉన్నారు.

**సిద్దార్థ గురుకుల విద్యాలయం ఆధ్వర్యంలో....**

పున్నం లచ్చులు కుటుంబానికి సిద్దార్థ గురుకులం విద్యాలయ యాజమాన్యం తనవంతు సహకారం అందించారు. విద్యాసంస్థల చైర్మన్ కంది విజయ గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో పదివేల రూపాయలను అందించారు. ఆయన వెంటన పాఠశాల హెచ్‌ఎం కర్ణాకర్‌రెడ్డి, జగదీశ్వర్, రమేష్, కొండపర్తి కృష్ణమోహన్, వైనాల రాజు, మల్లికార్జున్, స్వామి, రాజు, శ్రీను తదితరులు ఉన్నారు.

## అక్షర చిట్‌ఫండ్ ముందు బాధితుల ఆందోళన



**నర్సంపేట, డిసెంబర్ 13, ప్రభాతవార్త**

పట్టణంలో ప్రైవేటు చిట్‌ఫండ్‌ల ఆగడాలు రోజు రోజుకు మితిమీరిపోతున్నాయి. మొదట ప్రజలను నమ్మించి చీటులు వేసిన అనంతరం డబ్బులు ఇవ్వడంలో చిట్‌ఫండ్ కంపెనీలు లబ్ధిదారులను మోసం చేస్తూనే ఉన్నాయి. తాజాగా మంగళవారం కొంత మంది బాదితులు ద్వారకపేటలోని అక్షర చిట్‌ఫండ్ కార్యాలయం ముందు ఆందోళన చేసి మాకు డబ్బులు ఇవ్వాలంటూ కార్యాలయానికి తాలం వేశారు. మండలంలోని లింగాపురం గ్రామానికి చెందిన బుట్ట రాజు అనే వ్యక్తికి రూపాయలు 10లక్షలు చిట్‌ఫండ్ కంపెని ఇవ్వాల్సి ఉండగా చీటి వాయిదా అయిపోయి 9 నెలలు గడుస్తున్నప్పటికి ఇవ్వడం లేదని వాపోయారు. గంగాడి విష్ణువర్ధన్‌కు రావాల్సిన రూ.5లక్షలు ఏడాది గడిచిని రావడం లేదని వాపోయారు. ఎప్పుడు కార్యాలయానికి వచ్చినా ఏదో ఒక కారణం చెప్పి పంపిస్తున్నారని కార్యాలయంలో సిబ్బంది కానీ బ్యాంకు మేనేజర్ కాని ఉండటం లేదని సంస్థను నమ్మి కష్టపడి నెల నెల డబ్బులు కట్టి మోస పోయామని తమకు రావాల్సిన డబ్బులు ఇప్పించాలని బాదితులు కోరుతున్నారు.

## కందిక చెన్నకేశవులుకు సన్మానం



**నెక్కొండ, డిసెంబర్ 13, ప్రభాతవార్త**

మండల కేంద్రంలో కందిక చెన్నకేశవులుకు 94, 95 క్లాస్ మేట్స్ ఆధ్వర్యంలో ఆత్మీయ మిత్రునికి సన్మానం చేశారు. అనంతరం మిత్రులు మాట్లాడుతూ సుదీర్ఘ పోరాట ప్రతిమ కలిగిన మిత్రుడు ఏఐటియుసి వరంగల్ జిల్లా అధ్యక్షులుగా రాష్ట్ర సమితి సభ్యులుగా ఎన్నికైన కందిక చెన్నకేశవులు భవిష్యత్తులో ఉన్నతమైన పదవులు సాధించి తాను నమ్మిన సిద్ధాంతం కోసం పేద ప్రజల పక్షాన నిలిచి ప్రజల మనిషిగా ఎదగాలని వారు ఆశించారు. రాభోయే కాలంలో వివిధ రంగాల్లో ఉన్న మిత్రులుందరు ఆయా రంగాలలో రాణించి ఉన్నత స్థానంలో నిలవాలని భవిష్యత్ తరాల వారికి ఆదర్శంగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొయ్యడ శ్రీనివాస్, పలుసం రాజేందర్, పలుసం పూర్ణచందర్, పాకలపాటి రవిబాబు, ఎండిరఫి, కాశీ విశ్వనాథ్, పెద్దగొల్ల రమేష్, ఈదునూరి యాకుబ్, ఉపేందర్, తురాయి ప్రకాష్, రాజేందర్, కుడికాల ప్రదీప్, తదితరులు ఈ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పీజీ నాల్గవ సెమిస్టర్ ఫలితాలు విడుదల చేయాలి

**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 13 ప్రభాతవార్త :**

కేయూ బీఎస్ఎఫ్, డీఎంఎస్‌పి విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఇటీవల టీఎస్పీఎస్సీ జెఎల్ నోటిఫికేషన్ విడుదలైన సందర్భంగా ఆ జేఎల్ నోటిఫికేషన్‌కు దరఖాస్తు చేసుకోవడానికి అభ్యర్థులు తప్పనిసరిగా సంబంధిత సబ్జెక్టులో పీజీ ఉత్తీర్ణులై ఉండాలి కానీ కేయూ చివరి సెమిస్టర్ పరీక్ష ఫలితాలు ఇంకా రానందున ఆ పరీక్షా ఫలితాల విడుదల కొరకై కేయూ అడిషనల్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ జ్యోతిని కలిసి వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా విద్యార్థి నాయకులు మాట్లాడుతు జెఎల్ నోటిఫికేషన్ విడుదలైన సందర్భంగా సెప్టెంబరు నెలలో నాల్గవ సెమిస్టర్ రాసిన విద్యార్థులకువెంటనే ఫలితాలు విడుదల చేయాలని ఫలితాలు ఆలస్యం చేయడం వల్ల విద్యార్థలు అర్హత కోల్పోయే అవకాశం ఉందని, అందువల్ల వెంటనే నాల్గవ సెమిస్టర్ ఫలితాలు విడుదల చేయాలని కోరారు. నాయకులు బీఎస్ఎఫ్ కేయూ ప్రెసిడెంట్ కళ్లేపల్లి ప్రశాంత్, డీఎంఎస్ జిల్లా అధ్యక్షులు బొట్ల తేజ, అశోక్, రోహిత్, నాగరాజు, మల్లేశ్, కళ్యాణి, స్రవంతి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ స్టేట్ కరాటే ఛాంపియన్షిప్‌లో బంగారు పథకాలు



**నెక్కొండ, డిసెంబర్ 13, ప్రభాతవార్త**

బిఎస్ఎన్ఎల్ ఆఫీసు మణుగూరు 11 డిసెంబర్ 2022 ఇంటర్ స్టేట్ కరాటే ఛాంపియన్షిప్ ఎమ్మెల్యే రేగ కాంతారావు ఆధ్వర్యంలో చోటాఖాన్ కరాటే అసోసియేషన్ ఇండియా ఆధ్వర్యంలో స్టేట్ కరాటే ఛాంపియన్షిప్ నిర్వహించారు. కరాటే ఛాంపియన్షిప్‌లో కిరణ్ కరాటే అకాడమీ నెక్కొండ వరంగల్ రూరల్ డిస్ట్రిక్ నందు అరుగురు విద్యార్థిని విద్యార్థులు తమ తమ విభాగంలో కరాటే(కాటా) ఫైటింగ్ (కుమిటే) విభాగంలో పాల్గొని ఐదు బంగారు పథకాలు, 2 వెండి పతకాలు సాధించి విద్యార్థిని విద్యార్థులు మార్చిలో జరుగుతున్న ఏషియన్ ఇంటర్నేషనల్ గోవాకు ఎంపికైనట్లు ఇండియా ప్రెసిడెంట్ షిహాన్ ఈ.శ్రీకాంత్ తెలియజేశారు. మెడల్ సాధించిన విద్యార్థులు దాసరి యశ్విత్, వేదశ్రీ, షేతల్, తన్వీనర్, విద్యార్థులు, అంతర్జాతీయ క్రీడలో పాల్గొని బంగారు పతకాలు కిరాటే అకాడమీకి పొందాలని కోరారు

## పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధిపనులపై కలెక్టర్ ఆకస్మికతనిఖీ

*జనగామ టౌన్, డిసెంబరు13 ప్రభాతవార్త :*
మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అదనపు కలెక్టర్



ప్రఫుల్‌దేశాయ్‌తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. మంగళవారం జనగామ పట్టణంలోని నెహ్రూనగర్ మండలపరిషత్ ఉన్నత పాఠశాలలో మన ఊరు మనబడి అభివృద్ధి పనులను తరగతి గదులను, ఆవరణంలోని గ్రీనరీ, కాంపౌండ్‌వాల్, డ్రైనేజీ సిస్టమ్‌ను తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన వివిధ 12రకాల పనులను జిల్లా వ్యాప్తంగా గుర్తించబడిన పాఠశాలల్లో జరుగుతున్నాయని, జనవరి మాసంలో ఆయా పనులనుపూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనులలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో డీఈవో కె.రాము, ఆర్ అండ్ బి డీఈ, స్థానిక కౌన్సిలర్ స్వరూప. స్కూల్ చైర్మన్ మేకల జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## వారాల రమేష్‌కే మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వాలి

### - మేకలగట్టు గ్రామపంచాయతీ తీర్మానం

*రఘునాథపల్లి, డిసెంబరు13 ప్రభాతవార్త :*
బీఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు వారాల రమేష్‌కు జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వాలని కోరుతూ మంగళవారం మండలంలోని మేకలగట్టు గ్రామపంచాయతీ ఏకగ్రీవంగా



తీర్మానం చేసింది. ఈ మేరకు తీర్మాణం కాపీని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్యకు అందచేశారు. ఈసందర్భంగా మేకలగట్టు సర్పంచ్ గడ్డమీది సంధ్యారాణి కిరణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటినుంచి నేటి వరకు స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గానికి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి లభించలేదని ఆమె అన్నారు. రైతుల సమస్యలపట్ల అవగాహన ఉన్న రైతు వారాల రమేష్‌కు మార్కెటన చైర్మన్ పదవి ఇవ్వాలని ఎమ్మెల్యేను కోరినట్లు తెలిపారు. నియోజకవర్గంలో అతిపెద్ద మండలం అయిన రఘునాథపల్లికి జనగామ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పదవి కేటాయించాలని ఆమె కోరారు.

## విద్యార్థులకు టై, బెల్టులు పంపిణీ

*జఫర్‌గఢ్, డిసెంబరు13 ప్రభాతవార్త :*
లయన్స్‌క్లబ్ 320ఎఫ్ హన్మకొండ ట్రైసిటి సౌజన్యంతో మండలంలోని కోనాయిచలం ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు పి.సురేష్‌బాబు టై,బ్యాడ్జ్, బెల్టులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో సర్పంచ్ సొంటిరెడ్డి సంపత్‌రెడ్డి, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ జోగు అనిల్ పాల్గొని మాట్లాడుతూ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు సహాయం చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఇవి ధరించడం వలన విద్యార్థులు ఆకర్షణీయంగా ఉంటారని, తద్వారా క్రమశిక్షణ పెంపొందుతుందని అన్నా రు. క్రమశిక్షణ ద్వారా వినయం వస్తుందని, తద్వారా సమాజంలో గౌరవం పెరుగుతుందని చెప్పారు. విద్యార్థులు చక్కగా చదువుకుని ప్రయోజకులు కావాలని, తల్లిదండ్రులకు గౌరవం తేవాలని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కోరుకొప్పుల రాజు, పి.రాజమౌళి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## పార్లమెంట్‌లో బిల్లుపెట్టాలని రేవంత్‌రెడ్డికి వినతి

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*
డాక్టర్ బీఆర్.అంబేద్కర్ ఫోటోను కరెన్సీ నోట్లపై ముద్రించాలని తెలంగాణ పీసీసీ అధ్యక్షులు మల్కాజ్‌గిరి ఎంపీ రేవంత్‌రెడ్డిని ఢిల్లీ తన క్యాంపు కార్యాలయంలో కరెన్సీపై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్య



క్షులు డాక్టర్ జేరిపోతుల పరుశరామ్ వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 21న కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలని నూతన పార్లమెంట్‌కు అంబేద్కర్ పేరుపెట్టాలని, ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద మహాధర్నా నిర్వహిస్తున్నామని ఆహ్వానించామని తెలిపారు. ఈసందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలని రాష్ట్రపతికి లేఖ రాయడం జరిగిందని, అదేవిధంగా పార్లమెంట్‌లో కూడా మాట్లాడడం జరిగిందని, మా పార్టీయొక్క డిమాండ్‌సాధనకు కట్టుబడి ఉన్నామని, మీ న్యాయమైన ఉద్యమంలో పాల్గొంటామని హామీ ఇచ్చారన్నారు. కార్యక్రమంలో కరెన్సీపై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ సలహాదారులు రామకృష్ణ, సంపంగి రమేష్, వీరన్, అప్పు తదితరులు పాల్గొన్నారు.

## కుర్చపల్లిలో కార్డెన్ సెర్చ్

*రఘునాథపల్లి, డిసెంబరు13 ప్రభాతవార్త :*
మండలంలోని కుర్చపల్లి గ్రామంలో మంగళవారం వరంగల్ సీపీ ఆదేశానుసారం స్టేషన్‌ఘన్‌పూర్ ఏసీపీ రఘుచందర్ ఆధ్వర్యంలో కమ్యునిటి



పోలీసింగ్(కార్డెన్ సెర్చ్) నిర్వహించారు. ఈసందర్భంగా కుర్చపల్లి గ్రామ కూడలి వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమానికి సర్పంచ్ మినకురి ప్రకాష్‌రెడ్డి అధ్యక్షత వహించగా ఏసీపీ డి.రఘుచందర్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దని, మద్యం సేవించి హెల్మెట్ ధరించకుండా, నెంబర్‌ప్లేట్లు లేకుండా వాహనాలు నడపరాదని, ఆన్‌లైన్ బ్యాంకింగ్ మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అపరిచిత వ్యక్తులపట్ల పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. అదేవిధంగా ప్రజలు 100డయల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ వట్టిపల్లి విజయలక్ష్మీ, రాజిరెడినడ, గ్రామ ఉపసర్పంచ్ మంచాల మల్లేశ్, సీఐ ఆర్ సంతోష్, ఎస్ఐలు వీరేందర్, ప్రవీణ్, శ్రవణ్, వినాయ కుమార్, ఏఎస్ఐలు, పోలీస్‌సిబ్బంది, రాజేందర్, రాజు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలి

*పాలకుర్తి, డిసెంబరు13 ప్రభాతవార్త :*
రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలుచేస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకవెళ్లి ప్రచారం చేయాలని బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు పాము శ్రీనివాస్ పిలుపునిచ్చారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు మంగళవారం మండలంలోని వల్మిడి, సిరిసన్నగూడెం గ్రామాలలో ఆ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికోసం అందరు కట్టుబడి పనిచేయాలన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు మరోసారి బీఆర్ఎస్‌పార్టీకి పట్టం కట్టనున్నారని తెలిపారు. సమావేశంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## కల్లు గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### గుండెబోయిన రవిగౌడ్

*ములుగు, డిసెంబర్ 13, ప్రభాతవార్త :*
హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో 65 సంవత్సరాల వార్షికోత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా ములుగు జిల్లా నుండి పదిమంది ప్రతినిధులు



హాజరుకావడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవి గౌడ్, కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ లు మాట్లాడుతూ కల్లు గీత కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేసు ్తన్న సంఘం కెజికెఎస్ అని అన్నారు. కల్లు గీత కార్మిక సమస్యలపై క్షేత్రస్థాయి నుండి ఐక్యం చేయడంలో ముందుందని అన్నారు. పోరాటాల ద్వారా అనేక హక్కులు సాదించడం జరిగిందని తెలిపారు. సర్వాయి పాపన్న స్ఫూర్తితో పోరాటాలకు సిద్దం కావాలని పిలుపునిచ్చారు. ఏజెన్సీ గీత కార్మిక సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని వారు డిమాండ్ చేశారు. గీత కార్మికులందరికీ గీతన్న బంద్ ఇవ్వాలని టూ వీలర్ బైక్‌లు ఇవ్వాలని కొత్త జిల్లాల పేరుతో ఐడెంటి కార్డులు ఇవ్వాలని వారు కోరారు. ఈ సందర్భంగా గుండెబోయిన రవి గౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, పులి చిన్న నర్సయ్య గౌడ్, బీట్ బాక్సర్ పొన్నం రాణా ప్రతాప్ గౌడ్‌లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దొనికెల రాఘవులు గౌడ్, రుద్రబోయిన మల్లేష్ గౌడ్, శ్రీహరి గౌడ్, సంతోష్ గౌడ్, మోహన్ గౌడ్, జగదీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కేసిఆర్ కిట్లను సద్వినియోగం చేసుకోవాలి

*ములుగు, డిసెంబర్ 13, ప్రభాతవార్త :*
గర్భిణీ స్త్రీల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న కెసిఆర్ న్యూట్రిషన్ కిట్లు ప్రారంభంలో భాగంగా కిట్‌లను భద్రపరిచే గదులను పరిశీలించడానికి జెడి టిబి స్పెషలాఫీసర్ డా. రాజేశం జిల్లాకు రావడం జరిగింది. డిఎంఅండ్‌హెచ్ఓ డా. అప్పయ్యతో కలిసి వాజేడు పీహెచ్‌సి లో గదిని పరిశీలించారు. సామాజిక ఆరోగ్య కేంద్రం ఏటూరునాగారం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రొయ్యూరు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తాడ్వాయి జిల్లా ఆసుపత్రి ములుగు నందు కూడా కేసిఆర్ న్యూట్రిషన్ భద్రపరచు గదులను పరిశీలించడం జరిగింది. గత రెండు రోజులుగా కేంద్ర నాణ్యత ప్రమాణాల కార్యక్రమం చివరి రోజు ముగింపు వేడుకలలో పాల్గొన్నా కమిటీ సభ్యులు డా. విజయ రామనన్ తమిళనాడు, డా. రాజీవ్ కుమార్ బీహార్ వారు సూచించిన చిన్న చిన్న గ్యాప్‌లను పూర్తి చేస్తామని మెడికల్ ఆఫీసర్ నుండి ఆశల వరకు ధన్యవాదాలు చెప్పారు. ఈ కార్యక్రమంలో న్యాస్ అసె ్ససరీ డా. భానుకుమార్, డా. రాధ, డా. వెంకటేశ్వర్లు, వైద్యాధికారి డా. యమున, డా. శాంతి శౌర్య, సిహెచ్ఓ, ఎస్‌యుఓ, ఫార్మసిస్ట్, ఎల్‌టి, స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎం, పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే అసమర్ధత వల్ల నిధులు రాకుండా పోతున్నాయి

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**
ఎమ్మెల్యే అసమర్థత వల నిధులు రాకుండా పోతున్నాయని నిధులు వచ్చిన కూడా ఎలా సద్వినియోగం చేయాలో తెలువక లాప్స్ అవుతున్న వైనం నెలకొందని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం హన్మకొండ ఐదవ డివిజన్లో స్థానిక కార్పొరేటర్ పోతుల శ్రీనమాన్, స్థానిక డివిజన్ అధ్యక్షురాలు గాండ్ల స్రవంతిని కలిసి డివిజన్‌లోని సుందరయ్యనగర్, హనుమాన్‌నగర్, కొత్తూరు ట్రాన్స్‌ఫార్మర్ ఏరియాలలో మార్నింగ్ వాక్ చేస్తూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికులు తమ సమస్యలను వివివరించారు. ప్రతిపక్ష పార్టీ కార్పొరేటర్ ఉన్న డివిజన్లలో అభివృద్ధి జరగడం లేదన్నారు. టిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు ఉన్న డివిజన్‌లోనే అభివృద్ధి జరుగుతుందని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే ప్రతిపక్ష కార్పొరేటర్ ఉన్న డివిజన్‌లో



అభివృద్ధి చేయడం లేదన్నారు. సరైన డ్రైనేజ్ వ్యవస్థ లేక వర్షాకాలం వచ్చిందంటే మురుగు నీరు పేరుకుపోయి అంటూ వ్యాదులు ప్రభలుతున్నాయన్నారు. గల్లిల్లో రోడ్లు సరిగ్గా లేక వాహన చోదకులు అవస్థలు పడుతున్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ అధికారులు మన దగ్గర నుండి చెత్త పన్ను, ఇంటి పన్ను, నల్ల పన్ను, రూపంలో వసూలు చేసిన డబ్బులను హైదరాబాద్‌కు తరళిస్తున్నారు. వసూలు చేసిన డబ్బులను 50 శాతమే మల్లి వెనక్కే కార్పొరేషన్‌కు ఇస్తున్నారు. 50 శాతం డబ్బులతో అభివృద్ధి పనులు చేప్దామంటే కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదు. ఒక వేళ పనులు పూర్తి చేసాక తమ బిల్లులు వస్తాయో లేదో అనే భయాంతో కూడా కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదు. ఇది కేవలం ఎమ్మెల్యే అసమర్ధతతో ఇలా జరుగుతుందన్నారు. ప్రజలు మిమ్ములను గమణిస్తున్నారని రాభోయే రోజుల్లో మీకు తగిన విధంగా గుణపాటం చెబుతున్నాని అన్నారు. ఈ మార్నింగ్ వాక్‌లో స్థానికులు ఐదవ డివిజన్ సోషల్ మీడియా ఇంచార్జి సురేందర్, సంపత్, అనిత, మోహన్, శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మణ్, వరంగల్ పశ్చిమ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్‌యాదవ్, సీనియర్ నాయకులు నల్ల సత్యనారాయణ గ్రేటర్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బొంత సారంగం, డివిజన్ అధ్యక్షుడు వల్లెపు రమేష్, ఓబీసీ డిపార్టెంట్ వరంగల్ వెస్ట్ అసెంబ్లీ సిరబోయిన సతీష్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ తోట పవన్ తదితరులు పాల్గొన్నారు.

# దాసాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన నాయిని



**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**
హన్మకొండ హనుమాన్‌నగర్ డబ్బాల దగ్గర ఉన్న శ్రీ దాసాంజనేయ స్వామిని హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి దర్శించుకున్నారు. అనంతరం అక్కడ ఉన్న అయ్యప్పస్వామి భక్తుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు ఈ నెల 18న జరిగే మహా పడిపూజకు నాయినిని ఆహ్మానించారు. ఈ కార్యవక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు నల్ల సత్యనారాయణ, గ్రేటర్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గుంటి స్వప్న, డివిజన్ అధ్యక్షుడు కొండుక ప్రదీప్‌కుమార్, గురుస్వామి దారబోయిన శ్రీకాంత్, గుజ్జరి మదు, ధారబోయిన సతీష్, దుబ్యాల శ్రీనాథ్, చిరు ప్రవీణ్, రజినీకాంత్, పెద్ద రాజు, బండి కుమారస్వామి, సీత గణేష్, అయ్యప్పస్వామి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక మార్పుకోసం కవులు తమ రచనల ద్వారా ప్రశ్నించాలి

**-శాసనమండలి సభ్యులు గోరటి వెంకన్న**




ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 13 ప్రభాతవార్త : ప్రపంచ అభివృద్ధి, సామాజిక మార్పుకోసం కవులు తమ రచనల ద్వారా ప్రశ్నించాలని సుప్రసిద్ధ కవి, కేంద్ర సాహిత అకాడమి పురస్కార గ్రహీత, శాసనమండలి సభ్యులు గోరటి వెంకన్న అన్నారు. విశ్వ విద్యాలయ ఎస్సీ,ఎస్టీ సెల్ ఆధ్వ ర్యంలో వైస్‌ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ అధ్యక్షతన నిర్వ హించిన రెండు రోజుల జాతీయ సదస్సు "దలిత, గిరిజన సాహి త్యం- సామాజిక, సాంస్కృతిక అధ్యయనం" అనే అంశంపై జరుగుతున్న సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సకల ఆధిపత్యాలను ధ్వంసం చేసేది సాహిత్యం అన్నారు. జ్ఞానాన్ని ప్రసరింప చేయటంలో వివక్ష కూడదు అన్నారు. ఉన్న స్థితినుంచి ఉన్నతీకరణ జరగాల న్నారు. యాతన, వేదన, తపన అనుభవ, జ్ఞానం, పంచభూతాలకు దగ్గరగా ఉండేదే కవిత్వం అన్నారు. హృదయ సంబంధం, మానసిక అనుభూతి కవిత్వం అన్నారు. మార్పును తీసుకొస్తుంది అన్నారు. ఆదివాసులలో అత్యంత మానవీ యత ఉంటుందన్నారు. దళిత సాహిత్యంతో విప్లవ, వామపక్ష, కమ్యునిస్ట్ ఉద్యమాలు ముడిపడి ఉన్నాయన్నారు. ఎన్నో సంస్కరణ ఉద్యమాలకు కారణం అయ్యింది సాహిత్యం, కవిత్వం అన్నారు. కులం, రూపంబట్టి గుణాన్ని ఎంచకూడదు అన్నారు. ఆధిపత్య భావజాలాలపై చర్చలు జరగాలని, కవులు అందులో ప్రధాన భూమిక వహించాలి. విశ్వవిద్యాలయాలు వేదిక కావాలి అన్నారు. ప్రభుత్వం చేతిలో సంపద ఉండాలి సిద్ధాంత పరంగా విబేదించాలి తప్ప ఇతరములుగా కాదన్నారు. పాట వచన కవిత్వంలో హృదయ స్పందన జరగాలన్నారు. తెలంగాణ ఉద్యమంలో దళితులు పాట ముఖ్య భూమిక వహించాయన్నారు. ప్రస్తు తం రచనలు, సాహిత్యం ప్రమాద ˇకరంగా వస్తున్నాయని బాధపడ్డారు. ప్రభుత్వరంగ ప్రైవేటు కరణతో రిజర్వేషన్లు ప్రశ్నార్థకాలుగా మారా యన్నారు. తెలుగు విభాగ పాఠ్య ప్రణాళిక అధ్యక్షులు, యూనివర్శిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య కీలక ఉపన్యాసం చేస్తూ సమాజాన్ని స్పందింప చేసేది సాహిత్యం అన్నారు. సభాధ్యక్షత వహించిన వీసీ ఆచార్య టి.రమేష్ మాట్లాడుతూ ప్రజాసమూహాల ఇతి వృత్తం సాహిత్యం కావాలని అన్నా రు. అన్నిసాహిత్యాల కన్నా గొప్పది దళిత సాహిత్యం అన్నారు. సాహి త్యం సామాజిక స్పృహ తేవాలని, సైన్సు హేతుబద్దత కావాలన్నారు. కార్యక్రమంలో ఆచార్య ఏటూరు జ్యోతి సదస్సు లక్ష్యాన్ని వివరిం చారు. ఆచార్యపి.వెంకటేశ్వర్లు, ఆచార్యకాత్యాయని, డాక్టర్ కనీజ్ ఫాతిమా ప్రసంగించారు. పరిశోధకులు, పాల్గొన్నారు.

# లైంగిక వ్యాధులపట్ల యువత అప్రమత్తంగా ఉండాలి




ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 13 ప్రభాతవార్త : కేయూ మ్యాథమెటిక్స్ డిపార్ట్‌మెంట్ నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో లైంగిక వ్యాధులపై యువతకు అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ జిల్లా డీఎం అండ్ హెచ్‌వో డాక్టర్ కె.వెంకటరమణ హాజరై యువతకు హెచ్ఐవీ ఏయిడ్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. దేశంలో రోజురోజుకు పెరిగిపో తున్న ఎయిడ్స్ లైంగిక వ్యాధులపై యువత అప్రమత్తంగా ఉండాలని, గ్రామీణ ప్రాంత ప్రజలకు లైంగిక వ్యాధులపై అవగాహన కల్పించాలని కోరారు. ఎంతోమంది గ్రామీణ ప్రజలు మీరు మొహమాటంతో వారి వ్యాధులను వైద్యులను సంప్రదించకుండా ఎన్నో కష్టాలు తెచ్చిపెట్టుకుంటున్నారని అలాంటి వారికి యువత తోడ్పడి లైంగిక వ్యాధులపై అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో హన్మకొండ అడిషనల్ డీఎం అండ్ హెచ్‌వో డాక్టర్ మదన్‌మోహన్‌రావు, టీబీ ఆఫీసర్ డాక్టర్ హిమబిందు, జ్ఞానసుందరి, కేయూ అంబేద్కర్ స్టడీ సెంటర్ డైరెక్టర్ రాజ్‌కుమార్, జక్కి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




# జిల్లా న్యాయసేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ




**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**
తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశానుసారము ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ సహకారంతో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ వరంగల్ కార్యదర్శి జె.ఉపేందర్ రావు అధ్యఓతన నిర్వహించిన పారా లీగల్ వాలంటీర్ల శిక్షణ కార్యక్రమము న్యాయ సేవ సదన్ బిడ్డింగ్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ కం.వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే.రాధాదేవి హాజరయ్యాడు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే.రాధాదేవి మాట్లాడుతూ ఫారా లీగల్ వాలంటీర్లు ప్రజలకు న్యాయసేవాధికార సంస్థలకు వారధిగా నడుచుకోవాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్, ఫౌండేషన్ ఫర్ సస్టేనబుల్ డెవలప్మెంట్ వారు అందించిన విషయాలను చట్టాలను క్షుణ్ణంగా అర్ధం చేసుకొని ప్రజలకు అవగాహన చల్పించాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో హ్యూమన్ ట్రాఫికింగ్, బాండెడ్ లేబర్ అబాలిషన్ యాక్టు (బిఎల్ఎస్‌ఏ) చైల్డ్ అండ్ అడాల్సెంట్ లేబర్ ప్రొహిషన్ అండ్ రెగ్యూలేషన్ యాక్ట్, న్యాయ సేవా సంస్థ యొక్క వజధులు, లక్ష్యాలు, ఉచిత న్యాయ సహాయం, నాల్సా స్కీమ్‌ల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి జె.ఉపేందర్‌రావు, ఐజెయంటీం సభ్యులు వి.జయరాజ్, యూనివర్సిటీ ఆఫ్‌లా కాలేజ్ స్టూడెంట్స్ ఆదర్శ లా కాలేజ్ స్టూడెంట్స్ ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# విద్యుత్ భవన్‌లో వైద్య శిబిరం



**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**
పట్టణంలోని నక్కలగుట్టలో గల నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషణ్ కంపెని ఆఫ్ తెలంగాణ లిమిటెడ్, విద్యుత్ భవన్, నక్కలగుట్ల కార్పొరేట్ కార్యాలయంలో మంగళవారం రోజు ఉచిత వైద్య శిబిరాన్ని సంస్థలో ఉద్యోగులకు, వారి కుటుంబ మహిళల సభ్యులకు వైద్య పరీక్షల నిమిమిత్తం వాసవి హాస్పిటల్‌లో నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని టీఎస్ఎన్‌పీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ అన్నమనేని గోపాల్‌రావు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించి అనంతరం సీయండి అన్నమనేని గోపాల్‌రావు మాట్లాడుతూ మహిళ ఉద్యోగులకు ప్రత్యేకంగా స్త్రీ వైద్య నిపుణులతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశామని, అందరు ఆరోగ్య పట్ల శ్రద్ధ వహించాలని కోరారు. ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేసుకోవాలని, ముఖ్యంగా మహిళ ఉద్యోగులు జాగ్రత్త వహించాలని అన్నారు. ఈ వైద్య శిబిరంలో బీపీ, సీబీపీ, షుగర్, పాప్‌స్మియర్ మొదలైన పరీక్షలు మహిళలకు నిర్వహించారు. మొత్తం 85 మంది ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు ఈ పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ వెంకటేశ్వరరావు, పి.గణపతి, పి.సంధ్యారాణి, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు రాష్ట్ర ప్రభుత్వం గుంట భూమి పంచలేదు

- ఎదలకు పట్టాలు ఇచ్చేవరకు సిపిఐ పోరాటం ఆగదు
- రాజ్యాంగంలోని 58 జివోను వెంటనే అమలు చేయాలి
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు తక్కలపల్లి శ్రీనివాసరావు

**ఎల్కతుర్తి ప్రభాతవార్త డిసెంబర్ 13:** మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ సెంటర్ నుండి తాహశీల్దార్ కార్యాలయం వరకు వందల మంది నిరుపేదలు ర్యాలీగా వెల్లి డిప్యూటి తహాశీల్దార్ సునీతకు ఇంటి స్థలాల పట్టాలు ఇవ్వాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు తక్కలపల్లి శ్రీనివాస రావు హాజరై మాట్లాడుతూ ఉండడానికి ఇండ్లు లేక ఇంటి స్థలాలు లేక నిరుపేదలు దీన స్థితిలో ఉన్నారని, ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ రంగంపై ఆధారపడిన నిరపేదలకు ఇండ్ల స్థలాలు కూడ లేని పరిస్థితి ఉందని, జిల్లాలో భూములకు రెక్కలు రావడంతో పేదవాడు ఇంటి స్థలం కొనుక్కుని కట్టుకునే పరిస్థితి లేదన్నారు, స్వరాష్ట్రం ఏర్పడ్డాక రాష్ట్ర ముఖ్య మంత్రి కెసిఆర్ ఇంటి స్థలాలు, డబుల్ బెడ్‌రూమ్స్ ఇస్తానన్న హామీని నిలబెట్టుకోవాలని అన్నారు. ప్రభుత్వ పేదలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడంలో విఫలం అయ్యిందని అందుకే సిపిఐ ఎర్ర జెండ నీడలో పేదలకు ప్రభుత్వ స్థలాల్లో జెండాలు పాతి ఇండ్ల నిర్మానానికి అంకురార్పన చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ స్థలాలను కబ్జాచేసి రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేస్తున్న భూకబ్జా దారులపై వెంటనే కేసులు పెట్టాలని. పేదల కోసం భూపోరాటాలు చేసే నాయకులపై అక్రమ



కేసులు పెట్టడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో పర్కాల మాజీ ఎమ్మెల్యే పోతరాజు సారయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మోదునూరు జ్యోతి, జిల్లా కార్యదర్శి కర్ర బిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదరి శ్రీనివాస్, మండల కార్యదర్శి ఉట్కూరు రాములు, భూపోరాట కన్వీనర్ కర్రె లక్ష్మన్, ఎఐఎస్ఎఫ్ జిల్లా ప్రదాన కార్యదర్శిసంతోష్, నిమ్మల మనోహర్, పట్నం స్వామి, మర్రి శ్రీనివాస్, విజయ మండల పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## పలు శుభకార్యాలకు హాజరైన తూర్పు ఎమ్మెల్యే నరేందర్



**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**

గ్రేటర్ వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గంలో జరిగిన పలు వివాహా మహోత్సవాలు, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొంటూ ప్రతి కుటుంబాన్ని ఆప్యాయంగా పలకరిస్తూ, వారి వారి సమస్యలను ఓపిగ్గా వింటూ తన వంతు సహాయాన్నిఅందజేస్తున్న ప్రజా బంధు వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరంగల్ చౌరస్తాలోని జేపీఎన్ రోడ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రీన్ బకెట్ బిర్యానీ ఔట్‌లెట్ ప్రారంభోత్సవం, అనంతరంమహబూబాబాద్ ప్రభుత్వ ఆస్పత్రిలో అడిషనల్ డీఎంఈగా విధులు నిర్వహిస్తున్న బత్తుల శ్రీనివాస్ కుమార్తె వివాహం సందర్భంగా ముందస్తుగా వారి నివాసానికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపి నూతన వధువుకు పట్టు వస్త్రాలు బహూకరించి ఆశీర్వదించడం జరిగింది. అనంతరం జరిగిన వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపినారు. మైనార్టీ నాయకుడు యాకూబ్ పాషా కుమార్తె వివాహ వేడుక సందర్భంగా వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను ఆత్మీయంగా పలకరించి వారితో పాటు విందులో పాల్గొని భోజనం చేశారు. ఈ కార్యక్రమాలలో కార్పోరేటర్లు గందె కల్పన నవీన్, సోమిశెట్టి ప్రవీణ్, బీఆర్ఎస్ నాయకులు, డివిజన్ల అధ్యక్షులు ముఖ్య నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## 13వ డివిజన్‌ను సందర్శించిన నేపాల్ మేయర్‌ల బృందం



**పోచమ్మమైదాన్, డిసెంబర్ 13, ప్రభాతవార్త**

గ్రేటర్ వరంగల్ మహా నగరంలో నిర్వహించ బడుతున్న వివిధ సానిటేషన్ సంబంధిత అంశాలను అధ్యయనం చేయడానికి వరంగల్ మహానగరానికి విచ్చేసిన నేపాల్ దేశానికి చెందిన మున్సిపల్ మేయర్‌లు, డిప్యూటీ మేయర్‌లు స్థానిక కార్పోరేటర్ సురేష్ కుమార్ జోషితో కలిసి 13వ డివిజన్‌లోని ఎంహెచ్ నగర్‌లో జరిగిన అభివృద్ధి పనులు సీసీ డ్రైనేజీ, సీసీ రోడ్లు, వ్యక్తిగత మరుగుదొడ్లు, వీధిలైట్లు, భగీరథ మంచినీరు, చిట్టీ పార్క్ అలాగే డివిజన్‌లో జరిగిన, జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను వారికి వివరించారు. ముఖ్యంగా డివిజన్‌లోని స్లమ్ ఏరియా అభివృద్ధిని చూసిన నేపాల్ మేయర్, అధికారులు డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తున్న స్థానిక కార్పోరేటర్ సురేష్ కుమార్ జోషిని అభినందించారు. ఈ సందర్భంగా వరంగల్ నగరానికి విచ్చేసిన నేపాల్ మేయర్, డిప్యూటి మేయర్ అధికారుల బృందం నేపాల్‌లో ఉన్న స్లమ్ ఏరియాలలో ఇక్కడి లాగే అభివృద్ధి చేయాలని అధికారులు, సిబ్బంది సందర్శించారు. ఈ కార్యక్రమంలో డివిజన్‌లోని బీఆర్ఎస్ పార్టీ డివిజన్ ముఖ్య నాయకులు, మహిళలు, స్థానిక పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ జర్నలిస్టుల ఆధ్వర్యంలో జన్మదిన సంబరాలు



**పోచమ్మమైదాన్, డిసెంబర్ 13, ప్రభాతవార్త**

జర్నలిస్టుల సంక్షేమం కోసం అహర్నిశలు పాటుపడే వ్యక్తిగా తెలంగాణ ప్రెస్ మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ అని వరంగల్ తూర్పు సీనియర్ జర్నలిస్ట్ నాయకులు జక్కుల విజయ్ కుమార్ అన్నారు. వరంగల్ మహానగరంలోని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ ప్రధాన కార్యాలయ ప్రాంగణంలో తెలంగాణ ప్రెస్ మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ జన్మదినం సందర్భంగా వరంగల్ తూర్పు జర్నలిస్టులందరూ కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక జర్నలిస్టుల హక్కుల కోసమే కాకుండా జర్నలిస్టుల సమస్యలపై పోరాడిన గొప్ప వ్యక్తి అల్లం నారాయణ అని, రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులకు హెల్త్ కార్డుతో పాటు అక్రిడేషన్ కార్డుల కోసం ఎంతో కృషి చేశారని మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలకు రూ. 5లక్షల ఎక్స్‌గ్రేషియాతో పాటు ప్రతి నెల మూడు వేల పెన్షన్ అందించడంలో ఎంతో కృషి చేశాడని అల్లం నారాయణ నేతృత్వంలో త్వరలోనే జర్నలిస్టులందరికీ సొంతింటి కల నెరవేరబోతుందని విజయ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు నాయకులు బండి రవి, పెరుమాళ్ళ మధుసూదన్ గౌడ్, వేశాల పూర్ణ, కమటం వేణుగోపాల్, ఆడెపు సాగర్, హరి, మహేష్, శ్యామ్, ఈద శ్రీనాథ్, శివ, నరేష్, రాజేందర్, వంశీ, నాగరాజు, రాకేష్, అమీర్, ప్రభాకర్, అనిల్, సుధాకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## శివాంజనేయ ఆలయంకు విరాళం అందజేత

**ఐనవోలు,ప్రభాతవార్త**



మండలంలోని రాంనగర్ గ్రామంలో శివాంజనేయ ఆలయ నిర్మాణానికి జడీ ్ప వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాము లు విరాళంగా రూ.1,00 116ల చెక్కును ఆలయ కమిటీ సభ్యులకు మంగళవారం అందజేశారు.ఈ సందర్భంగా జడీ ్ప వైస్ చైర్మన్ శ్రీరాములు మాట్లాడుతూ తమ కుటుంబ సభ్యులు ఆలయ నిర్మాణానికి ఇట్టి చెక్కు విరాళంగా ఇచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోయినపల్లి శ్రీనివాస్‌రావు,ఉప సర్పంచ్ ఈద సుధాకర్,ఆలయ కమిటీ సభ్యులు,వార్డుమెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## దలితులపై ధాడులు అప్రజస్వామికం

### కొన్నిచోట్ల దాడులు జరుగుతూనే ఉన్నాయి

### కెవిపిఎస్ కార్యదర్శి ఉస్లిల్ల కుమార్



**మామునూర్ ప్రభాతవార్త డిసెంబర్ 13:** దలితులపై కపట ప్రేమను చూపిస్తూ అవసరం ఉన్న చోట వాడుకుని అవసరం తీరాక ఆగం చేయడం లాంటి సంధర్భాలు ఈ సమాజంలో జరుగుతూనే ఉన్నాయని కెవిపిఎస్ రంగసాయిపేట ఏరియా కార్యదర్శి ఉస్లిల్ల కుమార్ అన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ పార్టీలు నాయకులు మాత్రం గెలుపుకోసం ధలితులను ఓట్లకోసం వాడుకుని గెలిచాక వారి బతుకులతో ఆడు కుంటున్నారని అన్నారు. అలాంటిదే ఈ మద్యకాలంలో నల్గొండ జిల్లాలో మాదిగ నాయుకునిపై చెప్పుతో కొట్టిన ఘటన చోటుచేసుకుందని గుర్తు చేశారు. ఓటు వేసి గెలిపించుకున్న గ్రామ సర్పంచ్ ధలిత బందు విషయంలో ప్రశ్నించాడని అగ్రకులాల అహంకారానాకి దలితులు సైతం రాజ్యాదికారం దక్కించుకోవాలని అందుకు ధలితులు ఏకం కావాలని అన్నారు. ధలితునిపై గ్రామ నడిబొడ్డులో దాడి చేసిన పర్పంచ్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని కఠిన శిక్ష విదించాలని బాధితులు పడకాల పరశరాములు, పడకాల సైదులు కు న్యాయం జరిగే వరకు పర్పంచ్, అతని భర్తపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.లేకుంటే రాష్ట్ర ధళితులు ఏకమై ఉద్యమ కార్యచరణ ప్రకటిస్తామని ఆ తర్వాత జరగే పరినామాలకు ప్రభుత్వమే భాద్యత వహించాలని హెచ్చరించారు.

## గణేశ్ నగర్‌లో హెల్త్ క్యాంప్

**మామునూర్ ప్రభాతవార్త డిసెంబర్ 13:**

గ్రేటర్ వరంగల్ మహానగర పాలక పరిదిలోని 43వ డివిజన్‌లోని గణేశ్ నగర్ కాలనీలో ప్రభుత్వ వైధ్యుల సహాయంతో డెంగ్యూ, విషజ్వరాలపై జనరల్ మెడికల్ క్యాంపు డా.నాగరాజు పర్యవేక్షనలో నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంపుకు ముఖ్య అతిదిగా స్థానిక కార్పోరేటర్ ఈదురు అరుణ విక్టర్ హాజరై కాలనీ వాసులతో అనారోగ్యాల పట్ల అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యం పట్ల ఎవరూ నిర్లక్ష్యంగా ఉండకూడదని ఎప్పటికప్పుడూ వైధ్యుల సలహాలు తీసుకోవాని ఇండ్త పరిసర ప్రాంతాల్లో శుభ్రంగా ఉండేలా చూసుకోవాని సూచించారు.



జనగామ వార్త

# పోషణలోపం ఉన్నపిల్లలకు సరైన ఆహారం అందించేలా చర్యలు తీసుకోవాలి

## -జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

పోషణ లోపంగల పిల్లలకు సూపర్‌వైజర్ల స్వయం పర్యవేక్షణలో ప్రతీరోజు కావాల్సిన ఆహారం అందించాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య సూచించారు. జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా స్త్రీ, శిశుసంక్షేమ శాఖ, ఆరోగ్యశాఖ వారికి సమన్వయ సమీక్ష సమావేశంలో భాగంగా తీవ్రలోప పోషణ, అతితీవ్ర లోపంపై సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్త్రీ, శిశుసంక్షేమశాఖ, ఆరోగ్యశాఖ సిబ్బందికి జిల్లాలోగల తీవ్రలోప పోషణ, అతి తీవ్ర లోపంగల పిల్లలకు అందుతున్న సేవలు, సౌకర్యాల గురించి ఆదేశాలు జారీచేయడం జరిగిందని, ఇందుకోసం ప్రస్తుతం డిసెంబరు నెలలో 0-5సంవత్సరాల పిల్లల్లో తీవ్ర లోప పోషణ పిల్లలు-314, అతి తీవ్ర లోప పోషణ పిల్లలు-78మంది కలిగి ఉన్నారన్నారు. వీరికి ప్రతీరోజు అరటిపండ్లు, నువ్వుల ఉండలు, పల్లిపట్టీలు, ఖర్జూర మొదలగునవి సూపర్‌వైజర్ల స్వయం పర్యవేక్షణలో అందించి ఎలాంటి లోప పోషణ లేకుండా స్వయంగా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. అలాగే ఆరోగ్యశాఖను ప్రతీ ప్రైమరీ హెల్త్‌సెంటర్‌లో ఆ మండలం యొక్క సంబంధించిన లోప పోషణ అతి తీవ్రలోప పోషణ గల పిల్లల జాబితాను సిద్ధం చేసుకోవాలని, వారికి ఏమైనా ఆరోగ్య సమస్యలు ఉన్నట్లయితే గుర్తించి వైద్యసేవలు అందించి వారిని సాధారణ స్థితికి వచ్చేవిధంగా కృషిచేయాలన్నారు. వచ్చే మూడునెలల్లో అందరు పిల్లలు, స్థాయికి వచ్చేలా స్త్రీ, శిశు సంక్షేమశాఖ, ఆరోగ్యశాఖ కృషిచేయాలని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో వెల్ఫేర్ ఆఫీసర్ జయంతి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఎ.మహేందర్, డీపీవో వసంత, జిల్లాలోని సీడీపీవోలు, సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు వరం

బచ్చన్నపేట, డిసెంబరు13 ప్రభాతవార్త :

దేశంలో ఉన్న నిరుపేద ప్రజలకోసం టీఆర్‌ఎస్‌పార్టీ బీఆర్‌ఎస్‌పార్టీగా అవతరించిందని, పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్‌లు దరఖాస్తు చేసుకున్న కొన్ని రోజులనే వారికి ఆడబ్బులు అందేవిధంగా మన జనగామ ఎమ్మెల్యే



ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి కృషిచేస్తున్నారని రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి అన్నారు. జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి సహకారంతో లింగంపల్లి గ్రామానికి సీహెచ్.బాలరాజు, టి.మల్లయ్య, గోపాల్‌నగర్ గ్రామానికిచెందిన పర్వతం ఉప్పలయ్య, సాల్వాపూర్ గ్రామానికి చెందిన కె.నారాయణ, బచ్చన్నపేట గ్రామానికిచెందిన కామిడి లావణ్య, లెంకల రేణుక, ఏనుగుల పరమేష్, బోనకొల్లూరు గ్రామానికిచెందిన చిక్కుడు అంజయ్య బాధితులకు మొత్తం రూ.2.21లక్షల విలువగల సీఎం రిలీఫ్ పండ్ చెక్కులను జనగామ జిల్లా రైతుబంధు అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డిచేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గిరబోయిన అంజయ్య, బావండ్లకృష్ణంరాజు, మండల కోఆప్షన్ సభ్యులు మహ్మద్ షబ్బీర్ అహ్మద్, బచ్చన్నపేట, నారాయణపూర్, గోపాల్‌నగర్, లింగంపల్లి గ్రామాల సర్పంచ్‌లు వడ్డెపల్లి మల్లారెడినడ, మాసాపేట రవీందర్‌రెడ్డి, కుందన మల్లేశం, పర్వతం మధుప్రసాద్, పట్టణ అధ్యక్షులు గంధమల్ల నరేందర్, మాజీసర్పంచ్ కాళ్లరవి, కామెడి శ్రీనివాస్, పడిగల కర్ణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

# బహిరంగసభకు బయలుదేరిన జిల్లానాయకులు

జనగామ, డిసెంబరు13 ప్రభాతవార్త :

ఎస్ఎఫ్ఐ జనగామజిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ మండలాల నాయకులు ఉస్మానియా యూనివర్శిటీ బహిరంగసభకు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ధర్మభిక్షం మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ అఖిలభారత మహాసభలు తెలంగాణలోని ఉస్మానియా యూనివర్శిటీ గడ్డ ఠాగూర్ ఆడిటోరియంలో డిసెంబరు 13నుంచి 16వరకు జరుగుతున్నాయని అన్నారు. మంగళవారం నిర్వహిస్తున్న బహిరంగ సభకు వేలాదిమంది విద్యార్థులు పాల్గొననున్నారని, జనగామ జిల్లానుంచి 800మంది కార్యకర్తలు హాజరవుతున్నారని అన్నారు. దేశంలో ప్రతీ ఒక్క విద్యార్థికి సమాన విద్య అందించాలని, శాస్త్రీయ విద్యవిధానం కోసం అలుపెరుగని పోరాటం చేస్తుందన్నారు. దేశం నుంచి నలుమూలల రాష్ట్రాల నుంచి విద్యార్థి ప్రతినిధులు హాజరు కాబోతున్నారని, భవిష్యత్ కర్తవ్యాలు, తీర్మానాలు చేసుకుని ఉద్యమ రూపకల్పన కోసం ఈ మహాసభలు జరుగుతున్నాయని అన్నారు. ఈసందర్భంగా మహాసభలు జయప్రదం చేయాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సందీప్, నాయకులు దొడ్డి సురేష్, యాకు, అఖిల్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.




# జెండా ఉత్సవాలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం

జనగామ టౌన్, డిసెంబరు13 ప్రభాతవార్త :

దర్గాకు ఎలాంటి హాని జరగకుండా చూడాలని అధికారులను ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ఆదేశించడం అభినందనీయమని దర్గాకమిటీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ యాకూబ్‌పాషా, అధ్యక్షులు మహమ్మద్ ఇస్మాయిల్ అన్నారు. జిల్లాకేంద్రంలోని హైదరాబాద్ రోడ్డులో ఉన్నటువంటి హజ్రత్ సయ్యద్ యాకూబ్ షావలి దర్గా రీజనల్ రింగ్ రోడ్డులో భాగగా దర్గా కోల్పోయేవిధంగా అధికారులు మార్కింగ్ పెట్టగా ఈసందర్భంగా ఎమ్మెల్యేకు, కలెక్టర్‌కు దర్గా కమిటీ సభ్యులు ఫిర్యాదు చేయగా వారి విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈసందర్భంగా ముస్లిం యువజన నాయకులు ఎమ్మెల్యేకు అభినందనలు తెలియచేస్తూ ఎమ్మెల్యేక్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేకు దర్గాకమిటీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ యాకూబ్‌పాషా, అధ్యక్షులు మహమ్మద్ ఇస్మాయిల్ శాలువాకప్పి సన్మానించారు. అనంతరం ఆదివారం జరిగే హాజరత్ సయ్యద్ యాకూబ్‌షావలి దర్గా వద్దజెండా ఉత్సవాలకు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరుకావాలని ఆహ్వానించినట్లు తెలిపారు. దర్గావిషయంలో ప్రత్యేక శ్రద్ధతో సహకరించిన కౌన్సిలర్ మహమ్మద్ సమద్, కోఆప్షన్ సభ్యుడు జామియా మజీద్ అధ్యక్షులు మసి ఉర్ రహమాన్, పట్టణ అధ్యక్షులు తాళ్లసురేష్‌రెడ్డి, కౌన్సిలర్ అరవింద్‌రెడ్డిలకు అభినందనలు తెలియచేశారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు, ముస్లిం యువజన నాయకులు పాల్గొన్నారు.



# క్రీడాస్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్సీ కడియంశ్రీహరి

స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు13 ప్రభాతవార్త :

ఎమ్మెల్సీ కడియం శ్రీహరి కడియం ఫౌండేషన్ చైర్‌పర్సన్ కడియం కావ్య సౌజన్యంతో కడియం యువసేన ఆధ్వర్యంలో ఈనెల 15నుంచి నెలరోజుల పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాస్థాయి మెగా క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్న క్రీడాస్థలాన్ని ఎమ్మెల్సీ కడియం శ్రీహరి మంగళవారం పరిశీలించారు. టోర్నమెంట్‌లో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా చూసుకోవాలని ఎమ్మెల్సీ కడియం నిర్వాహకులకు తెలిపారు.

**-టోర్నమెంట్‌ను జయప్రదం చేయాలి..:**

టోర్నమెంట్‌ను జయప్రదం చేయాలని రైస్‌మిల్లర్స్ అసోసియేషనన రాష్ట్ర ఉపాధ్యక్షలు బెలిదె వెంకన్న అన్నారు. ఈసందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 15న ప్రారంభం కానున్న ఉమ్మడి వరంగల్ జిల్లా మెగా క్రికెట్ టోర్నమెంట్‌ను దిగ్విజయం చేయాలని కోరారు. ఈ టోర్నమెంట్‌లో ఆడటానికి ప్రతీ జట్టు రూ.1వేయి రుసుము చెల్లించాలని, ప్రథమ బహుమతి రూ.50,116, ద్వితీయ రూ.30,116, మ్యాన్ ఆఫ్‌ది సీరిస్‌కు రూ.10వేలు, బెస్ట్‌బ్యాట్స్‌మెన్‌కు రూ.5వేలు, బెస్ట్‌బౌలర్‌కు రూ.5వేలు నగదు బహుమతి ఇవ్వడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. క్రీడాకారులకు అన్నిమౌళిక వసతులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఒకజట్టులో ఆడిన ఆటగాడు మరోజట్టులో ఆడరాదని, మ్యాచ్‌లో అంపైర్‌దే తుది నిర్ణయమని తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు 8341428112 /8099593011 /9704024699 నంబర్లను సంప్రదించాలని తెలిపారు. ఈనెల 14వరకు మాత్రమే నని ఇప్పటివరకు దాదాపు 60జట్లు పేరు నమోదు చేసుకోవడం జరిగిందని, ఇంకా 40జట్ల వరకు వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు చాగల్లు సర్పంచ్ పోగుల సారంగపాణి, నమిలిగొండ ఎంపీటీసీ పురమాని రజాక్‌యాదవ్, జిల్లానాయకులు బూర్ల శంకర్, గాదెపాక సుధాకర్‌బాబు, రాజేష్‌నాయక్, కడియం యువసేన అధ్యక్షులు ఎలమకంటి నాగరాజు, నియోజకవర్గ సోషల్‌మీడియా ఇన్‌చార్జి ఎండి.హఫీజ్, కడియం యువసేన మండల అధ్యక్షులు జీడిప్రసాద్, ఇల్లందుల విజయ్, సంపత్‌రాజ్, పాల్గొన్నారు.



# ఘనంగా పూర్ణాహుతి హోమం

జఫర్‌గడ్, డిసెంబరు13 ప్రభాతవార్త :

మండలంలోని తిమ్మంపేట గ్రామంలో పాండురంగ భక్తుల ఆధ్వర్యంలో పూర్ణాహుతి హోమంను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జడ్పీటీసీ బేబి శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ పాండురంగ భక్తుల దీక్ష మంచి కార్యక్రమం అని, దీనివల్ల ప్రజలకు మంచి జరుగుతుందని, గ్రామంలో శాంతియుతమైన వాతావరణం ఉండాలని, అందరు పిల్లా పాలలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి పుణ్యమూర్తిశర్మ, భక్తులు రాజమౌళి నరహరినారాయణ, మాజీ ప్యాక్ డైరెక్టర్ కుంబోజి శ్రీను, విద్యాకమిటీ చైర్మన్ కుంబోజి మాధవులు, సీనియర్‌నాయకులు తాళ్లపల్లి శ్రీనివాస్, నర్సింగోజు స్వామి, మండల ఎల్లయ్య, రాంరెడినడ, విజయ్‌రాజు, తదితరులు పాల్గొన్నారు.






# దొరల భూములకు పట్టాలు ఇప్పిస్తారా..లేదా అనే 'వార్త' కథనానికి స్పందన

*రేగొండ, డిసెంబర్ 13, ప్రభాతవార్త*

దొరల భూములకు పట్టాలు ఇప్పిస్తారా..లేదా అనే శీర్షికన ఆదివారం 'వార్త' దినపత్రికలో ప్రచురితమైంది. ఈనేపథ్యంలో గోరికొత్తపల్లి, నిజాంపల్లి, కొప్పుల గ్రామాలకు చెందిన సుమారు 125మంది రైతులు బృందంగా వెళ్లి జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్ భవేశ్ మిశ్రాను కలిసి సులేమాన్ గోరిపై ఉన్నటువంటి పట్టాదారు కాలంను తొలగించి సుదీర్ఘకాలంగా కాస్తులో ఉన్న రైతులకు పట్టాలు చేయాలని వేడుకున్నారు. అదేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అందిస్తున్న ప్రభుత్వ పథకాలకు అందే విధంగా చర్యలు చేపట్టాలని విన్నవించారు. ఇట్టి విషయంపై 2014లో జిల్లా కలెక్టర్ ఆకునూరి మురళి నేతృత్వంలో గ్రామ దర్బార్ సమావేశాన్ని ఏర్పాటు చేసి భూసమస్యల కమిటీలను ఏర్పాటు చేయడం



జరగిందని తెలిపారు, అప్పటి నుండి ఇప్పటి వరకు కూడా కమిటీ ఆధ్వర్యంలో రైతులు జిల్లా కలెక్టర్‌లను కలిసి విన్నవించుకున్నారు. కానీ ఎలాంటి ఫలితం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన మాభూసమస్యలను పరిష్కరించాలని కలెక్టర్‌ను వేడుకున్నారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సూదరబోయిన రజిత, ఎంపిటీసీ యంఎ హమీద్, మాజీ సర్పంచ్ కాటం సదయ్య, రైతులు శాపతి బాపురావు, అక్కల రాజమౌళి, రమేష్, అచ్చ కమలాకర్, సాదు వెంకటస్వామి, రాజయ్య, శ్రీనివాస్, ఐలయ్య, విష్ణు పాల్గొన్నారు.

## నేతకాని మహార్ హక్కుల పరిరక్షణ సంఘం మండల కమిటి ఎన్నిక

*పలిమెల, డిసెంబర్ 13, ప్రభాతవార్త*



నేతకాని మహార్ హక్కుల పరిరక్షణ సంఘం పలిమెల మండల కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఈ కార్యక్రమంకు భీంసైనిక్‌దళ్ రాష్ట్ర అధ్యక్షుడు జువ్వాజి తిరుపతి, జిల్లా అధ్యక్షుడు అంతర్గం రాజమౌళి ఆధ్వర్యంలో ఎన్నిక జరిగింది. మండల కమిటి అధ్యక్షుడుగా పాగే తిరుపతి, వర్కింగ్ ప్రసిడెంట్ కుమ్మరి తిరుపతి, ప్రధాన కార్యదర్శిగా పాగే పొట్టయ్య, మండల యూత్ అధ్యక్షుడుగా జనగామ సూరిబాబు, వర్కింగ్ ప్రసిడెంట్‌గా చిలుముల సంతోష్, ప్రధాన కార్యదర్శిగా జాడి భాస్కర్, భీం సైనిక్‌దళ్ మండల అధ్యక్షుడుగా చిలుముల రాంబాబు, ప్రధాన కార్యదర్శిగా కుమ్మరి లక్ష్మినారాయణ, అధికార ప్రతినిధిగా పాగే రాజయ్య, జనగామ సమ్మిరెడ్డి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో నాయకులు దుర్గం బిక్షపతి, గోమాస భూమయ్య, బౌతు రాజేష్, జాడీ నరేష్, వేములవాడ రాజబాబు, గోగుల మదు, కుమ్మరి సమ్మయ్య, పాగే సంతోష్, తలారి లసమయ్య, మదు, క్రిజన్ పాల్గొన్నారు.

## నర్సరీ పనులను పరిశీలించిన ఎంపిడివో

*పలిమెల, డిసెంబర్ 13, ప్రభాతవార్త*



పలిమెల మండలంలోని పలు గ్రామాల్లో నిర్మాణంలో గల నర్సరీలను ఎంపిడివో ప్రకాష్‌రెడ్డి, ఏపిఓ సునిత పరిశీలించారు. నర్సరీ బ్యాగ్ ఫిల్లింగ్ పనులు నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఎర్రమట్టిలో పశువుల ఎరువు కలిపి మట్టి జల్లెడ పట్టి నింపాలని ఫీల్ట్ అసిస్టెంట్‌లకు సూచించారు.

## ఏడి దేవరాజును కలసిన సర్వేయర్

*చిట్యాల, డిసెంబర్ 13, ప్రభాతవార్త*



జిల్లాకు నూతనంగా వచ్చిన అసిస్టెంట్ డైరెక్టర్ సర్వే ల్యాండ్ రికార్డ్సు దేవరాజును చిట్యాల సర్వేయర్ చెన్నపూరి హారీష్, డిప్యూటి ఇన్స్‌పెక్టర్ ఆఫ్ సర్వేర్ లాలు మంగళవారం కలసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.

## మైనర్ బాలిక వివాహాన్ని అడ్డుకున్న అధికారులు

*చిట్యాల, డిసెంబర్ 13, ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని క్రోసూర్‌పల్లి గ్రామంలో మంగళవారం ఓ మైనర్ బాలికకు వివాహం చేయబోతుండగా ఐసిడిఎస్ అధికారులు, ప్రజాప్రతినిధులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా మైనర్ బాలిక తల్లికి మైనర్‌కు వివాహం చేయటం వలన కలిగే అనర్థాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆకుల రవీందర్, ఎంపిటిసి దబ్బెట అనిల్, ఐసిడిఎస్ అధికారులు భాస్కర్, కుమారస్వామి, వెంకటస్వామి, సూపర్‌వైజర్‌లు సరోజన, జయప్రద పాల్గొన్నారు.

## అథ్లేటిక్స్‌లో సత్తా చాటిన గురుకుల విద్యార్థులు

*కాటారం, డిసెంబర్ 13, ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ గురుకుల బాలుర కళాశాల విద్యార్థులు జిల్లా స్థాయి అథ్లేటిక్స్ పోటీలలో సత్తా చాటారు. మండల కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రాస్ కంట్రీ పోటీలలో అండర్ 18లో ఉదయ్‌సింగ్, అండర్ 20లో పి చందు, వై వంశీలు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచి ఈనెలలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పీడీ మంతెన శ్రీనివాస్, పీఈటి సతీష్, కోచ్ మూల వెంకటేష్, ప్రిన్సిపాల్ రాజేందర్,పాల్గొన్నారు.

## విద్యుత్ ఆర్టిజన్ జిల్లా జేఏసీ కమిటీ ఏర్పాటు

**-ఛైర్మన్‌గా ఒంటేరు మల్లయ్య, కన్వీనర్‌గా నాగుల తిరుపతి రెడ్డి**

*భూపాలపల్లి, డిసెంబర్ 13, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా విద్యుత్ ఆర్టిజన్ జేఏసీ కమిటీని రాష్ట్ర జేఏసీ కన్వీనర్ దారవత్ సికిందర్, రాష్ట్ర జేఏసీ కో-కన్వీనర్ రామంచ రవి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన కమిటీ సభ్యులు జేఏసీ ఛైర్మన్ ఒంటేరు మల్లయ్య, జేఏసీ కన్వీనర్ నాగుల తిరుపతి రెడ్డి, కో-ఛైర్మన్ యాల్ల సురేందర్ రెడ్డి, కో-కన్వీనర్ మోత్కూరి కోటి, వైస్ ఛైర్మన్‌లుగా బత్తుల రాజేందర్, తిప్పారపు రాజు, ఊకంటి శ్రీనివాస్ రెడ్డి, ముత్యాల శ్రీనివాస్, చందా సతీష్ కుమార్, జేఏసీ సెక్రటరీలు గంట దేవేందర్ రెడ్డి, యండి అంకూష్ వలి, కొసం భాస్కర్, సామర్ల భిక్షపతి, బోడ రఘునందన్, సామర్ల పైడయ్య, జాయింట్ సెక్రటరీలు పడిదల విజేందర్, కాసగాని నరేష్, దార రామయ్య, లింగమల్ల రామచంద్రం, కడారి ధనూష్, జేఏసీ మీడియా కంట్రోలర్ చిలువేరు శ్రీధర్‌లను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆర్టిజన్‌ల వేతన స్థిరీకరణలో సూచించిన పర్సనల్ పేను డిఏను బేసిక్ పే లో కలిపి 50పర్సెంట్ పిఆర్‌సి, గ్రేడ్ చేంజ్ విద్యార్హతలను బట్టి పదోన్నతులు ఒకే సంస్థ ఒకే రూల్ ఏపిఎస్‌ఈబి రూల్స్ ఆర్టిజన్‌లకు తక్షణమే డిమాండ్స్ అమలు చేయాలని యాజమాన్యానికి తెలియజేస్తున్నట్లు ప్రకటించారు.

## విశ్వదీప్తి పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

**-డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్**

*మల్హర్‌రావు, డిసెంబర్ 13, ప్రభాతవార్త*

మండలంలోని కొయ్యూర్ గ్రామంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న విశ్వదీప్తి ప్రయివేటు పాఠశాలపై జిల్లా విద్యాశాఖ అధికారులు వెంటనే చర్యలు చేపట్టి, పాఠశాల అనుమతులను రద్దు చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్ డిమాండ్ చేశారు. ఈసందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ..పాఠశాల యాజమాన్యం విద్యార్తుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని మండిపడ్డారు. యాజమాన్యానికి విద్యార్తులపై కనీస బాధ్యత ఉంటే మౌళిక వసతులు భవనానికి షిఫ్టింగ్ అనుమతులు, అర్హులైన ఉపాధ్యాయుల జాబితాను నోటీసు బోర్డుపై పాఠశాల రిజిస్ట్రేషన్ రెన్యూవల్ భవనం, లీస్ డీడ్, అగ్రిమెంట్ ఎన్ని సంవత్సరాలు ఉందో తెలియజేయాలని ప్రశ్నించారు. ప్రభుత్వ జీఓలు 91, 41, 42, 1 నిబంధనలను తుంగలో తొక్కి ధనార్జనే ధ్యేయంగా అడ్డుఅదుపు లేకుండా దోచుకుంటున్నారని అన్నారు. వెంటనే పాఠశాలపై ఉన్నతాధికారులు క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.



# ప్రతి మహిళా సావిత్రి భాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలి

**-జెడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్**

**-మల్హర్‌లో ఘనంగా మహిళా చైతన్య వేడుకలు**

*మల్హర్‌రావు, డిసెంబర్ 13, ప్రభాతవార్త*

ప్రతి మహిళా మహత్మా సావిత్రి భాయి పూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా జెడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ అన్నారు. సావిత్రిభాయి పూలే జయంతిని పురస్కరించుకొని పటుటన లింగమ్మ చారిట్రబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపట్టిన మహిళా చైతన్య సదస్సు మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం మండలకేంద్రమైన తాడిచర్లలో బిఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు పతంకాని చంద్రకళ-సంపత్ అధ్యక్షతన చైతన్య సదస్సును నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్య అతిధిగా




జెడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ మాట్లాడుతూ..ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో ప్రతి మహిళ రోడ్లపైకి వచ్చి నడుంబిగించారని, అలాంటి చైతన్యం ప్రతి మహిళలో రావాలని పిలుపునిచ్చారు. మహనీయుల స్ఫూర్తితోనే అనేక సేవా కార్యక్రమాలు ఈప్రాంతంలో బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ పుట్ట మధు ఆధ్వర్యంలో చేపడుతున్నట్లు తెలిపారు. ఇదే స్ఫూర్తితో మరింత ఉత్సాహంగా రానున్న రోజుల్లో మహిళలను చైతన్యవంతం చేసేందుకు గాను నియోజకవర్గంలో మహిళా చైతన్య సదస్సులకు శ్రీకారం చుట్టడం జరిగిందని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో మంథని నియోజకవర్గంలో బిఆర్ఎస్‌కే పట్టం కట్టాలని జెడ్పీ ఛైర్‌ఫర్సన్ శ్రీహర్షిణీ-రాకేష్ పిలుపునిచ్చారు. మహిళా సర్పంచ్‌లు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అందుబాటులో వైకుంఠ రధాలు

**భూపాలపల్లి, డిసెంబర్ 13, ప్రభాతవార్త**

భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు రెండు వైకుంఠ రధాలను అందుబాటులోకి తీసుకు రావటం జరిగిందని మున్సిపల్ చైర్పర్సన్ సెగ్గెం వెంకటరాణి వెల్లడించారు. మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి ఆద్వర్యంలో జీఎంఆర్ఎం ట్రస్ట్ సహకారంతో భూపాలపల్లి మున్సిపల్ పరిధిలోని ప్రజలకు వైకుంఠ రధాలను అందుబాటులోకి తీసుకు రావటం జరిగిందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇందు కోసం 9550194552 నెంబర్‌కు సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కొత్త హరి బాబు, కమీషనర్ పూజారి అవినాష్, కౌన్సిలర్‌లు చల్లా రేణుక, ముంజాల రవీందర్, నూనే రాజు, పిల్లలమర్రి శారదనారాయణ, మేకల రజితమల్లేష్, ఎడ్ల మౌనిక శ్రీనివాస్, చల్లూరి మమత కమలాకర్ పాల్గొన్నారు.






## బీజేపీ, టిఆర్ఎస్‌లు మిలాఖత్

- సింగరేణి ప్రశ్నార్ధకంగా మారిన వైనం
- పరిరక్షణకు కార్మికులంతా ముందుకు రావాలి
- ఐఎన్‌టియుసి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ జోగ బుచ్చయ్య

**భూపాలపల్లి, డిసెంబర్ 13, ప్రభాతవార్త**

చరిత్ర కలిగిన సింగరేణి సంస్థ మనుగడ ప్రశ్నార్ధకంగా మారిందని, ఇందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలు కారణమని ఐఎన్‌టియుసి భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ జోగ బుచ్చయ్య అన్నారు. పట్టణంలోని బ్రాంచీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపి సర్కార్ దేశంలోని బొగ్గు బ్లాకులను ప్రవేట్ సంస్థలకు అప్పగించుటకు సిద్దంగా ఉండగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకోక పోగా అందుకు సిద్దంగా ఉందని ఆరోపించారు. బీజేపీ, టిఆర్ఎస్ పార్టీలు కుదుర్చుకున్న లోపాయికారి ఒప్పందాల మేరకు ఇరు పార్టీలు రహస్యంగా ప్రవేటీకరణ కొనసాగిస్తూ మిలాఖత్ అయ్యాయని అన్నారు. బొగ్గు బ్లాకుల వేలం వేస్తుండగా తెలంగాణ ప్రభుత్వం అందుకు దూరంగా ఉందని, దీంతో ప్రవేటీకరణకు మద్దతు ఇస్తున్నట్లు రుజువు అవుతుందని అన్నారు. బొగ్గు బ్లాక్‌లను బీజేపీ ప్రభుత్వం విక్రయిస్తుండగా, సింగరేణిలోని పలు విభాగాల్లో ప్రవేటీకరణకు తెలంగాణ ప్రభుత్వం అనుమతి ఇవ్వటం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాగానే సింగరేణి పరిశ్రమలో రాజకీయ జోక్యం పెరిగిందని, టిఆర్ఎస్‌కు చెందిన ప్రజాప్రతినిధులు సంస్థలో పైరవీలు చేస్తూ, కార్మికుల సమస్యలను పక్కకు పెట్టి పబ్బం గడుపుతున్నారని ఆరోపించారు. సింగరేణిలో శాశ్వత కార్మికులకు సమానంగా కాంట్రాక్ట్ కార్మికులను ఏర్పాటు చేసిన ప్రభుత్వం రానున్న రోజులలో సంస్థ మనుగడ ప్రశ్నార్ధకంగా మారనుందని అన్నారు. సింగరేణి సంస్థ మనుగడ కోసం కార్మికులు కాపాడుకోవాల్సిన అవసరం ఏర్పడిందని అన్నారు. సింగరేణిలో ఎక్కువ పెట్టుబడి ఉండగా కేంద్రం అనుసరిస్తున్న విధానాలను అడ్డుకోవాల్సింది పోయి మద్దతు పలకటం సరికాదన్నారు. ఈ సమావేశంలో నాయకులు అండెం రఘుపతిరెడ్డి, సిరంగి రాజయ్య, సంది జనార్ధన్, బానోతు రాములు, వేణుగోపాల్, బండి శ్రీనివాస్, కృష్ణ, లక్ష్మినారాయణ, భాస్కర్, మహేష్, హుస్సూర్‌లు పాల్గొన్నారు.

## పంట రుణాలను మాఫీ చేయాలి

**చిట్యాల, డిసెంబర్ 13, ప్రభాతవార్త**

ఎన్నికల ముందు సీఎం కేసిఆర్ రైతులకు ఇచ్చిన హామీ మేరకు బ్యాంకు రుణాలను మాఫీ చేయాలని బీజేపీ మండల అద్యక్షుడు బుర్ర వెంకటేష్‌గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం బీజేపి కిసాన్‌మోర్చా మండల అద్యక్షుడు రాయిని శ్రీనివాస్ ఆద్వర్యంలో తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెక్క నరసయ్య, బిల్ల సత్యనారాయణరెడ్డి, గుండా సురేష్, అశోక్, రాజేష్ పాల్గొన్నారు.

## సెక్యూరిటీ గార్డుల సమస్యలపై ఎస్ఎస్‌వోతో చర్చించిన రజాక్



**కొత్తగూడెం, డిసెంబర్ 13 – ప్రభాతవార్త:**

సింగరేణి కొత్తగూడెం ఏరియా సెక్యూరిటీ గార్డుల సమస్యలపై సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ రమణారెడ్డితో టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ చర్చించారు. సెక్యూరిటీ గార్డులు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలపై చర్చించారు. ఏరియాలోని సెక్యూరిటీకి సంబంధించి వివిధ రకాల అంతర్గత భద్రతపై, సమస్యలపై సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్‌తో సుధీర్ఘంగా మాట్లాడారు. వీటన్నింటిపైన సెక్యూరిటీ ఆఫీసర్ సానుకూలంగా స్పందించి అన్ని సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పిట్ సెక్రటరీ సుద్దాల నరసింగం, కుమార్, జనార్ధనర్‌రావు, బాలాజీ, త్రిపాటి చంద్రమోహన్, కుమారస్వామి, పూర్ణచంద్రరావు, మారుతమ్మ, శ్రీనివాస్, రామ సుబ్బారావు, రాజయ్య, కృష్ణయ్య, కవిరాజు, రెహమాన్‌లు పాల్గొన్నారు.

## వైభవంగా సింగరేణి డే వేడుకలు నిర్వహించాలి



**భూపాలపల్లి, డిసెంబర్ 13, ప్రభాతవార్త**

సింగరేణి ఆవిర్భావ వేడుకలు ఈనెల 23న అంగరంగ వైభవంగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేయాలని భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు. స్థానిక సింగరేణి కాన్ఫరెన్స్ హాల్‌లో మంగళవారం ఏరియా స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ సింగరేణి సంస్థ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ఇతర సామాజిక కార్యక్రమాలను సింగరేణీయులతో పాటు ఇతరులకు వివరించే విధంగా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. సింగరేణి డే సందర్భంగా స్టాల్స్, సేవాకు సంబందించిన వస్తువుల తయారీ కేంద్రాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సమీక్షలో అధికారులు ఎం రామలింగం, జోతి, వెంకట్రామిరెడ్డి, కవీంద్ర, సత్యనారాయణ, రమేష్‌బాబు, డాక్టర్ పద్మజ, సురేఖ, రాజశేఖర్, కుమారస్వామి, అజ్మీర తుకారాం, కృష్ణప్రసాద్, బి శివకేశవరావు, ఎండి షరీఫ్ పాల్గొన్నారు.

## నేతకాని హక్కుల పరిరక్షణ సంఘం నూతన కమిటీ

**భూపాలపల్లిరూరల్, డిసెంబర్ 13, ప్రభాతవార్త**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా నేతకాని కుల హక్కుల పరిరక్షణ సంఘం నూతన కార్యవర్గం ఎన్నికైంది. సంఘం యూత్ జిల్లా అద్యక్షుడుగా బౌతు రమేష్, వర్కింగ్ ప్రసిడెంట్‌గా బెంబడి సురేష్‌లను నియమించినట్లు జాతీయ అద్యక్షుడు గోమాస శ్రీనివాస్, రాష్ట్ర అద్యక్షుడు ఏసుకురి రాజమల్లు, రాష్ట్ర యూత్ ప్రసిడెంట్ రత్నం ప్రదీప్, జిల్లా అద్యక్షుడు అంతరుగమ రాజమౌళి తెలిపారు. ఈ ఎన్నికకు సహకరించిన రాష్ట్ర నేతకాని నాయకులు చల్లూరి సమ్మయ్య, సెగ్గెం సిద్దూ, పొక్కూరి చిన్న రాజయ్య, చల్లూరి మదు, గోనే సమ్మయ్యలకు కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యార్థులు చదవుతో పాటు క్రీడలల్లోనూ రాణించాలి



**రాయపర్తి, డిసెంబర్ 13, ప్రభాతవార్త**

విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో రాణించాలని గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ కే.ఉమామహేశ్వర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల సికింద్రాబాద్ బోయినపల్లిలో జరిగిన రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలలో 9వ తరగతి విద్యార్థిని జె.ఇందు మూడవ స్థానంలో నిలిచినట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం చదువుతున్న వి.తన్మయి రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంకికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం విద్యార్థినీలను సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల/ కళాశాల ప్రిన్సిపాల్ ఉమామహేశ్వర్, వైస్ ప్రిన్సిపాల్ దేవి ప్రసాద్ అభినందించారు. క్రీడల్లో రాణించి సమాజానికి మరింత కీర్తిని తీసుకురావాలని కోరారు. చదువులతో పాటు క్రీడల్లో రాణించిన వారు సైతం ఉన్నత స్థానాలకు చేరుకునే అవకాశం ఉందని విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల/ కళాశాల జీవిపీ పవిత్ర,పీడీ కళమ్మ, పీఈటీ హేమ, సునీలా, ప్రభ డీ.అనిత, జి.వాణి, గాయత్రి, ఝాన్సీ, మమత, కవిత, మాలతి, ఉపాధ్యాయులు స్రవంతి, ఆర్‌శోభ, ఏంజ్యోతి, పి.రాజ్యలక్ష్మి, రేణుక, సుమీనాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థుల ప్రదర్శన

**కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 13 – ప్రభాతవార్త:**

ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. సూర్యోదయ స్కూల్ స్టూడెంట్‌లు హెల్మెట్ లేని వారికి గులాబీ పువ్వులు ఇచ్చి వారికి జాగ్రత్తలు చెప్పారు. ఎస్సై రాజేందర్ ఆధ్వర్యంలో ప్లకార్డులతో వాహనదారులకు ట్రాఫిక్ నియమ నిబంధనలు అందజేశారు. ప్రిన్సిపాల్ కల్యాణి, డీన్ రామకృష్ణ, టీచర్లు సంపత్, ప్రవీణ్, షాహీన్, సుధతి, చంద్రిక, మంజువాణిలు పాల్గొన్నారు.



# రేవంత్ రెడ్డికి నిర్మలా సీతారామన్ బహిరంగ క్షమాపణ చెప్పాలి

### - టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి

*మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 13, ప్రభాతవార్త:*

ఇటీవల పార్లమెంటు సమావేశంలో రాష్ట్ర పిసిసి అధ్యక్షులు మల్కాజ్‌గిరి పార్లమెంటు సభ్యులు రేవంత్ రెడ్డిని అవమానికించిన కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్ వెంటనే క్షమాపణ చెప్పాలని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి డిమాండు చేశారు. మంగళవారం మండలంలోని రెడ్యాల గ్రామంలో ఆయన మాట్లాడుతూ పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి హిందీలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేస్తున్న మోసాలను పార్లమెంటు సాక్షిగా ప్రశ్నిస్తే రూపాయి విలువ తగ్గడానికి కారకులు మోదీ అని 1947 నుండి 2014 వరకు దేశాభివృద్ధి కొరకు అంతకు ముందు ఉన్న ప్రధాన మంత్రులు 55 లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేస్తే మోదీ ప్రధాని అయ్యాక ఎనిమిదేళ్లలో 80 లక్షల కోట్ల రూపాయలు అప్పుచేసి దేశాన్ని కార్పోరేట్ పెట్టుబడిదారులకు దారాదత్తం చేస్తున్నారని ప్రశ్నిస్తుండగా తెలంగాణ రాష్ట్రం నుండి వచ్చిన రేవంత్ రెడ్డికి హిందీ సరిగ్గా మాట్లాడడం రాదని నేను కూడా ఆయన మాట్లాడే హిందీలోనే సమాధానం చెబుతానని అవమానకరంగా మాట్లాడిన కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్ బహిరంగంగా క్షమాపణ చెప్పాలన్నారు.



# ఈ నెల 21న ఖమ్మంలో బహిరంగ సభ

### - టిడిపి పార్లమెంటు నియోజక వర్గ అధ్యక్షులు రామచందర్ రావు

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, డిసెంబర్ 13, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలో టిడిపి పార్టీ ఉనికే లేదని కొందరు హేళన చేస్తున్న క్రమంలో ఈ నెల 21న ఖమ్మం జిల్లా కేంద్రంలో భారీ బహిరంగ సభను ఏర్పాటుచేయడం జరిగిందని టిడిపి మహబూబాబాద్ పార్లమెంటు నియోజక వర్గ అధ్యక్షులు కొండపల్లి రామచందర్ రావు అన్నారు. మంగళ వారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మహబూబాబాద్ నియోజక వర్గ ఇంచార్జి భూక్యా సునీత మంగీలాల్ అధ్యక్షతన ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో టిడిపి బలమైన పార్టీగా ఎదిగేందుకు రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ఆదేశాల మేరకు గ్రామ స్థాయి నుండి బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నామని, ప్రతి గ్రామంలో కార్యకర్తలు బలంగా ఉన్నారన్నారు. ఈ బహిరంగ సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తప్పక హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోటు రంగారావు, ఎండి ఇమామ్, రంజిత్, చలపతిరావు, వట్టం నారాయణ, ప్రేమచంద్ వ్యాస్, కారంగుల శ్రీనివాస్, ఎల్లయ్య, బొమ్మ వెంకటేశ్వర్లు, సుతారపు వెంకట్ నారాయణ, హరికిషన్ నాయక్, సుమన్, సాయి, తాళ్లూరి జగదీశ్వర్ రావు, జావీద్, పాల్గొన్నారు.



# విద్యార్థులకు ఉపకార వేతనాలు మంజూరు చేయాలి

*మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 13, ప్రభాతవార్త:*

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నత సాంకేతిక విద్యా సంస్థలలో చదువుతున్న లక్షలాదిమంది విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా వచ్చే ఉపకార వేతనాలను తక్షణమే మంజూరు చేయాలని పిడిఎస్‌యు నాయకులు చదల ప్రశాంత్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కలెక్టర్ కార్యాలయం ముందు విద్యార్థులకు ఉపకార వేతనాలు ఇవ్వాలని పెరుగుతున్న ధరలకనుగుణంగా వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థులకు మెస్ ఛార్జీలు పెంచాలని కోరుతూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని, విద్యా సంస్థలలో చదువుతున్న అన్ని వర్గాల విద్యార్థులు ఫీజులు చెల్లించలేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బానోత్ శేఖర్, ఎస్‌కె. జావీద్, ఉదయ్, శశికుమార్, జితేందర్, అజయ్, వరుణ్, సంతోష్, వీరు, తదితరులు పాల్గొన్నారు.




# పాఠశాల విద్యార్థులకు టై, బెల్టులు పంపిణీ

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, డిసెంబర్ 13, ప్రభాతవార్త:*

ప్రభుత్వోన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు తల్లిదండ్రుల సహకారంతో టై, బెల్టులు, గుర్తింపు కార్డులను పంపిణీ చేయడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలో శనిగపురం ప్రభుత్వోన్నత పాఠశాలలో 6 నుండి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు టై, బెల్టులు పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రైవేట్, కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు సౌకర్యాలు, వసతులు ఏర్పాటుచేస్తున్నామన్నారు. విద్యార్థులు సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని విద్యలో రాణించి తల్లిదండ్రుల ఋణం తీర్చుకొని సమాజానికి ఉపయోగపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎండి రంజాన్ అలీ, జలగం వీరాస్వామి, కవిత, చాగంటి ప్రభాకర్, వెంకటరమణ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# దళిత జర్నలిస్టులకు దళిత బంధు ఇవ్వాలి

*మహబూబాబాద్, డిసెంబర్ 13, ప్రభాతవార్త:*

వివిధ పత్రికలలో, మీడియాలో విధులు నిర్వహిస్తున్న దళిత జర్నలిస్టులకు దళిత బంధుతో పాటు డబుల్ బెడ్‌రూం, అక్రిడేషన్ కార్డులు, ఇంటి స్థలం లేనివారికి స్థలాలు ఇవ్వాలని దళిత జర్నలిస్టుల సంఘం నాయకులు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గతంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీల ప్రకారం పనిచేసే ప్రతి దళిత జర్నలిస్టుకు ప్రభుత్వం ద్వారా మంజూరయ్యే సంక్షేమ పథకాలను అమలు చేయాలని, ప్రతి జర్నలిస్టు కుటుంబానికి ఆరోగ్య కార్డులు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సమన్వయ కమిటీ నాయకులు గొర్రె చిట్టబాబు, కట్కూరి ప్రసాద్, జిన్నా లచ్చయ్య, హెచ్. మహేందర్, ధర్మారపు శ్రీనివాస్, ఇరుకుల కిరణ్ కుమార్, వంకాయలపాటి తిరుమల రావు, తప్పెట్ల రాజు, దర్శనం సాయికుమార్, జెల్లి శ్రావణ్, కట్కూరి అనిల్, తదితరులు పాల్గొన్నారు.





# భక్తిశ్రద్ధలతో అయ్యప్పస్వాముల ఇరుముడులు

*గార్ల, డిసెంబర్13 ప్రభాతవార్త:*

మండల పరిధి పుల్లూరు పంచాయితీలో అయ్యప్ప మాలధారణ స్వాములు పీఠాన్ని ఏర్పాటు చేసుకొని 41రోజులు నిష్టగా పూజలు నిర్వహించి



మంగళవారం స్థానిక ఆలయంలో భక్తిశ్రద్ధలతో ఇరుముడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా సీతంపేట ఎంపిటిసి, ఇల్లందు నియోజకవర్గ మహిళానాయకురాలు గుండెబోయిన నాగమణి పూజా కార్యక్రమంలో పాల్గొని అయ్యప్పస్వామి, మాలధారణ స్వాముల ఆశీసులు తీసుకొని తెలంగాణ రాష్ట్రప్రజలు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో జీవనం గడపాలని, దేశం, రాష్ట్రంలో భవిష్యత్‌లో కాంగ్రెస్ అధికారంలోకి రావాలని, రాహుల్‌గాంధి ప్రధానమంత్రిగా ప్రజలకు సుపరిపాలన అందిస్తు దేశం మరింత అభివృద్ధిపథంలో పయనించాలని ఆమే కోరుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో అయ్యప్ప మాలధారణ స్వాములు, కాంగ్రెస్ పార్టిసీనియర్ నాయకులు సురపురెడ్డి వెంకట్‌రెడ్డి, నవీన్, శ్రీనివాస్, నాగరాజు, తదితరులున్నారు

# గీతపనివారల సంఘం బలోపేతానికి కృషి చేయాలి

*గార్ల, డిసెంబర్13 ప్రభాతవార్త:*

తెలంగాణ గీతపనివారల సంఘం రాష్ట్రంలో మరింత బలోపేతానికి సంఘం ఆద్వర్యంలో మరింత కృషికి పాటుపడాలని అందుకు ప్రతిఒక్కరు సహకారం అందించాలని సంఘం రాష్ట్రకార్యదర్శి పోగుల శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ గీతపనివారల సంఘం 65వ వార్షికోత్సవాల సందర్భంగా హైదరాబాద్ పట్టణంలోని షీర్ధాదిగూడలో వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఈసందర్భంగా మండల కేంద్రంలో స్వాతంత్ర్య సమరయోదుడు తోడేటి కొమరయ్య ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత65సంవత్సరాలుగా సంఘం సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు సాగిస్తున్నామన్నారు. సహకారాసంఘాలను సాధించుకోవడం, వృత్తిరిత్య చెట్టుపై నుండిపడి మరణిస్తే 5లక్షల ఎక్స్‌గ్రేషియా, సొసైటికి 5ఎకరాలలో తాటి, ఈతచెట్లను పెంచడం, 50యేండ్లు దాటిన గీతకార్మికుడికి పెన్షన్, తదితర హక్కులను పోరాడి సాధించుకోవడం జరిగిందన్నారు. గీతసంఘాల, కులసంఘాల నాయకులు నిజమైన చరిత్ర గీతకార్మికులు తెలుసుకోవాలని, సంఘం అభివృద్ధికి ప్రతిఒక్కరు విధిగా భాగస్వాములు కావాలని కోరారు. ఈకార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి చిర్రా వెంకటేశ్వర్లుగౌడ్, జిల్లా అద్యక్షులు గొంతు రాంమ్మూర్తిగౌడ్, దొడ్లరాంబాబుగౌడ్, పొన్నం వెంకటేశ్వర్లుగౌడ్, తదితరులున్నారు.



# బ్రిడ్జినిర్మాణం జరిగేంత వరకు అకుంటితదీక్షతో పోరాడాలి

**-అత్యధికసంఖ్యలో దీక్షలో పాల్గొన్న మహిళలు**

**-హైలెవల్ వంతెన నిర్మాణమే లక్ష్యంగా నిత్యపోరాటాలు**

**-విద్యార్థులు, మహిళలు గ్రామస్తుల సమిష్టి పోరాటం**

*గార్ల, డిసెంబర్13 ప్రభాతవార్త:*

యేండ్లతరబడి సరియైన రహదారిమార్గం లేక ప్రమాదాల భారిన పడి ఎన్నోఅవస్థలు పడ్డామని, భవిష్యత్‌లో ఇబ్బందులను ఎదుర్కోనే ప్రసక్తే లేదని రెండు గ్రామపంచాయితీల ప్రజలు, విద్యార్థులు, మహిళలు, పిల్లా,జల్లా అకుంటిత దీక్షతో కదిలిన సైన్యం రాంపురం పాఖాలయేటిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం జరిగేంత వరకు మడిమ తిప్పేది లేదని, నిత్యపోరాటాలు ఆపేది లేదని ప్రభుత్వం దిగిరావాలని నిర్మాణ సాధన కమిటి అఖిలపక్షం నాయకులు, వైస్ఎంపిపి కట్టెబోయిన శ్రీనివాస్, నిర్మాణ సాధనకమిటి సభ్యులు అన్నారు. పాఖాలయేటిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని స్థానిక నెహ్రూసెంటర్‌లో కట్టెబోయిన శ్రీనివాస్ అద్యక్షతన చేపట్టిన మొక్కవంగని నిరాహారదీక్షలో మంగళవారం గ్రామాల మహిళలు భారిసంఖ్యలో పాల్గొన్నారు. ఈసందర్బంగా స్థానిక జడ్పిటిసి జాటోత్ ఝూన్సిలక్ష్మీ దీక్షాశిభిరాన్ని సందర్శించి దీక్షలో పాల్గొన్న మహిళలకు పూలమాలలు వేసి ప్రారంభించారు. దీక్షశిభిరాన్ని ఉద్దేశించి ఆమే మాట్లాడుతు రాంపురం, మద్దివంచ పంచాయితీల పరిధి సుమారు 15గ్రామాల ప్రజలు అనేక సంవత్సరాలుగా సరియైన రహదారి లేక వరదతాకిడికి గురవతు ఎన్నో అవస్థలు పడుతున్నారని, నిత్యం కూలీపనులకు, పాఠశాలలు, కళాశాలలకు, అత్యవసర పరిస్థితులు ఏర్పడితే వర్షాకాలంలో సక్రమమైన రహదారి మార్గం లేక యేండ్లతరబడి గ్రామస్తులు పడుతున్న అవస్థలు వర్ణనాతీరమని ఆవేధన వ్యక్తం చేశారు. మండల ప్రధాన సమస్యలపై జిల్లా పరిషత్, మండల పరిషత్ సమావేశాలలో సమస్యల గూర్చి మాట్లాడటం జరుగుతుందని, ఇల్లందు ఎమ్మెల్యే బాణోత్ హరిప్రియనాయక్, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యురాలు మాళోత్ కవిత, గిరిజన మహిళా శిశుసంక్షేమ శాఖమంత్రి సత్యవతి రాథోడ్,లను మర్యాదపూర్వకంగా కలుసుకొని మాట్లాడి సమస్య పరిష్కారానికి నావంతు కృషి చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో అఖిలపక్షం నాయకులు కందునూరి శ్రీనివాస్, సక్రు, ప్రముఖులు గుండా వెంకటరెడ్డి, ఆడెపు వెంకటేశ్వర్లు, వివిధ సంఘాలు, మహిళా సంఘాలు, మహిళా నాయకురాలు కందునూరి కవిత, అలవాల సత్యవతి, ఉపసర్పంచ్ ఎడవల్లి నవత, మాజిఎంపిటిసి సువర్ణ, ఆడెపు వెంకటరమణ, బైరోజు ఈశ్వరమ్మ, బోళ్ళఉమా, గౌనిపి చ్చమ్మ, ముంగి భాగ్యమ్మ, చిర్రజ్యోతి, కట్టెబోయిన వనమ్మ, రాగంలక్ష్మీ, గట్లపుష్పమ్మ, చిర్రసమత, నిర్మాణకమిటి, అఖిలపక్షం నాయకులు, ప్రముఖులు, తదితరులున్నారు.



## సమతుల్య ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

**- ఎంపీపి గుగులోతు అరుణ**

*మరిపెడ, డిసెంబర్ 13, ప్రభాతవార్త:*

అంగన్వాడీ కేంద్రం ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలకు అందిస్తున్న సమతుల్య ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం ఉంటుందని ఎంపీపి గుగులోతు అరుణ అన్నారు. మంగళవారం మండలంలోని ధర్మారం లచ్చు తండ గ్రామ పంచాయితీ పరిధిలో ఐసిడిఎస్ ఉల్లేపల్లి సెక్టార్ అంగన్వాడీ కేంద్రం ఆధ్వర్యంలో 0-5 సం॥ల లోపు పిల్లలకు పోషణ నివారణపై వారి తల్లిదండ్రులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన వారందరూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చిన్నారులు ఆరోగ్యంగా ఉండేందుకు పాలు, గుడ్లు, పౌష్టికాహారాన్ని అందిస్తున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పద్మ, సర్పంచ్ బానోత్ బిక్కు, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, పాల్గొన్నారు.



## వ్యక్తిగత శుభ్రతతోనే వ్యాధులు దూరం

**- మున్సిపల్ చైర్‌పర్సన్ గుగులోతు సింధూర కుమారి**

*మరిపెడ, డిసెంబర్ 13, ప్రభాతవార్త:*

వ్యక్తిగత పరిశుభ్రతతోనే సీజనల్ వ్యాధులు దూరమవుతాయని మున్సిపల్ చైర్‌పర్సన్ గుగులోతు సింధూర కుమారి అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో నూతనంగా నిర్మించుకున్న మరుగుదొడ్ల నిర్మాణానికి చెక్కులను అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో ఉన్న ప్రతి కుటుంబానికి ఒక మరుగుదొడ్డి నిర్మించుకోవాలన్నారు. నూతనంగా నిర్మించుకున్న మరుగుదొడ్డికి ప్రభుత్వం నుండి 12వేల రూపాయలు ఆర్థిక సాయం చేస్తున్నామన్నారు. ఈ అవకాశాలను మరుగుదొడ్లు లేనివారు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు పర్శురాములు, హాతిరాం, గోల్కొండ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



## గీతా పనివారల సంఘం రాష్ట్ర సమితి సభ్యులుగా చిర్ర వెంకన్నగౌడ్

*నెల్లికుదురు, డిసెంబర్ 13, ప్రభాతవార్త*

గీతా పనివారల సంఘం రాష్ట్ర సమితి సభ్యులుగా మండలంలోని నైనాల గ్రామానికి చెందిన చిర్ర వెంకన్నగౌడ్ ఎన్నికైయ్యారు. ఈ సందర్బంగా వెంకన్న గౌడ్ మాట్లాడుతూ....తాము ఆహార్నిషలు గీతా పనివారల కార్మీకుల హాక్కుల కోసం కృషి చేస్తున్న నేపద్యాన్ని గుర్తించి నాకు ఈ అవకాశం కలిగించడంతో మరింత బాద్యత పెరిగిందన్నారు. ఇటీవల హైద్రాబాద్ పిర్యాధిగూడ కల్లుగీతా పనివారల సంఘం రాష్ట్ర సమితీ సమావేశాల్లో తమకు ఈ పదవి ఇచ్చినట్లు తెలిపారు. తన నియమకానికి సహకరించిన రాష్ట్ర హైకోర్టు అడ్వకేట్ బొమ్మగాని ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డిజే సాయిలు, కార్యదర్శి పోగుల శ్రీనివాస్, నల్లు సుధాక ర్‌రెడ్డి,జిల్లా మున్సిఫల్ ఫ్లోర్ లీడర్ అజయ్ సారధిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## రూమ్ టు రీడ్ గ్రందాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

*మంథని రూరల్ - ప్రభాతవార్త*

విద్యార్థులు రూమ్ టు రీడ్ గ్రందాలయాలను పూర్తిస్తాయిలో సద్వినియోగం చేసుకోవాలని జిల్లా విద్యాధికారి మాధవి అన్నారు. మంగళవారం మండలంలోని ఎక్లాస్‌పూర్ ప్రభుత్వ పాఠశాలలో అక్షర జ్ఞానం విద్యార్థులు కలుగజేయటానికి ఏర్పాటు చేసిన రూం టు రీడ్ స్వచ్ఛంధ సంస్థ ఆధ ర్వ్యలో ఏర్పాటు చేసిన గ్రందాలయాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ బోయింగ్ సౌజన్యంతో 1నుండి 5వ తరగతి వరకు ఏర్పాటు చేసిన రూమ్ టు రీడ్ పాఠశాల గ్రంధాలయం విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు.

# తొర్రూరు వార్త

## పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే శంకర్‌నాయక్

**రూ.5లక్షల చెక్కు అందచేత**

*నెల్లికుదురు (ఇనుగుర్తి), డిసెంబర్ 13, ప్రభాతవార్త*

పేదల సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని స్థానిక ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని కేసముద్రం



మండలం కేసముద్రంలో తెరాస పార్టీ శ్రేణులతో కలిసి నిర్వహించుకుంటున్న ఆత్మీయ సమ్మేళ కార్యక్రమంలో మండలంలోని చిన్నముప్పారం గ్రామానికి చెందిన మల్లం శ్రీరాములు ఇటీవల విద్యుత్ ప్రమాధానికి గురై మృతి చెందగా, ప్రభుత్వం మత్స్యకారులకు ఇన్సురెన్సు చెల్లించిన క్రమంలో మత్స్య శాఖ నుండి మంజూరైన ఇన్సురెన్సు రూ.5లక్షల విలువైన చెక్కును బార్య జయమ్మకు ఎమ్మెల్యే శంకర్‌నాయక్ చేతుల మీదుగా అందచేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి నీలం దుర్గేష్, ఉమ్మడి జిల్లా డైరెక్టర్ గుండా వెంకన్న, సొసైటీ మల్లం ఐలయ్య, చిన్నముప్పారం గ్రామసర్పంచ్ ప్రవీణ్, ఎంపిటీసి కదిరే జగన్, యాకయ్య పాల్గొన్నారు.

## రిజర్వేషన్ల పెంపులో బిజేపి,తెరాసలు తోడు దొంగలే : బిఎస్‌పి

*నెల్లికుదురు, డిసెంబర్ 13, ప్రభాతవార్త*

రిజర్వేషన్ల పెంపులో బిజేపి,తెరాసలు రెండు పార్టీలు తోడు దొంగలేనని బిఎస్‌పి మహాబూబాబాద్ జిల్లా ఇంచార్జీ దార్ల శివరాజ్ అన్నారు. మంగళవారం స్థానిక తహాశీలార్దర్ కార్యాలయంలో తహాశీల్దార్



యోగేశ్వర్‌రావుకు బిసి,ఎస్సీ,ఎస్టీలకు సంబందించిన రిజర్వేషన్ల పెంపుకై బిఎస్‌పి రాష్ట్ర యూనిట్ ఆదేశాల మేరకు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....కేంద్రంలోని బిజేపి ప్రభుత్వం వెంటవెంటనే అగ్రవర్ణాలకు ఈడబ్యుస్ అమలు చేస్తుందన్నారు. ఎన్నో సంవత్సరాలుగా డిమాండ్ ఉన్న బిసి కులగణనను ఎందుకు చేయడం లేదో మోడీ సమాధానం చెప్పాలన్నారు. బిసి క్రిమిలేయర్‌ను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహాబూబాబాద్ అసెంబ్లీ అసెంబ్లీ అధ్యక్షులు తోకల రాజు, నెల్లికుదురు మండల నాయకులు కాడారి ఐలయ్య, ఆరెపెల్లి అశోక్, వినోద్,సాగర్, స్వామి, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాముల నగర సంకీర్తన

*దంతాలపల్లి, డిసెంబర్ 13, ప్రభాతవార్త*

మండల కేంద్రంలో సోమవారం రాత్రి అయ్యప్ప స్వాముల నగర సంకీర్తన దంతాలపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక శివాలయం నుండి అయ్యప్పస్వామి గుడి వరకు రధయాత్ర నిర్వహించారు. ప్రతి డిసెంబర్ మాసంలో నగర సంకీర్తన నిర్వహించే కార్యక్రమంలో కన్నెస్వాములు భక్తిశ్రద్ధలతో పాల్గొని విద్యుద్దీపాలు వెలిగించారు. నగర వీధుల్లో దీపారాధనలు చేస్తూ దేవుని గుడికి వెళ్లి అర్చన చేస్తూ అనంతరం అల్పాహారమును స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు చీకటి రమేష్, రొయ్యల రమేష్, అనంతుల వెంకన్న, నరేటి ప్రభాకర్, శ్రీను, భూపతి కాశయ్య, వీరబోయిన సుధాకర్, ముత్తు, తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంటు ఇంచార్జిగా తేజావత్ వినోద్

*మహబూబాబాద్ అగ్రికల్చర్, డిసెంబర్ 13, ప్రభాతవార్త:*

లంబాడ హక్కుల పోరాట సమితి మహబూబాబాద్ పార్లమెంటు నియోజక వర్గ ఇంచార్జిగా జిల్లాలోని సీరోలు మండలం రూప్లా నాయక్ తండాకు చెందిన తేజావత్ వినోద్ నాయక్‌ను నియమించినట్లు సంఘ జాతీయ ప్రధాన కార్యదర్శి గుగులోతు హరినాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుగులోతు భీమా నాయక్‌లు మంగళవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. అనంతరం వినోద్ నాయక్ మాట్లాడుతూ గిరిజన హక్కుల కోసం గత 20 సం॥లుగా దీర్ఘకాలిక పోరాటం చేస్తున్న సంఘ వ్యవస్థాపకులు తేజావత్ బెల్లయ్య నాయక్ సహకారంతో తన వంతుగా హక్కుల సాధన కోసం కృషి చేస్తానన్నారు. నా ఈ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.



# విమర్శలు కాదు, అభివృద్ధి గురించి మాట్లాడాలి

**కరీంనగర్-జగిత్యాల రహదారి ఎంత వరకు వచ్చింది**
**ధర్మం గురించి మాట్లాడే బండి సంజయ్,**
**ఆలయాలకు ఎన్ని నిధులు ఇచ్చారో చెప్పాలి**
**జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

విమర్శలు కాదు, అభివృద్ధి గురించి మాట్లాడాలని ధర్మం గురించి మాట్లాడే ఎంపి బండి సంజయ్ కేంద్ర ప్రభుత్వ ఆలయాలకు ఎన్ని నిధులు ఇచ్చారో చెప్పాలని, సిఎం కెసిఆర్, ఎమ్మెల్సీ కవితపై బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు అసంబద్దమని, కరీంనగర్-జగిత్యాల రహ దారిపై ఎందుకు మాట్లాడడం లేదని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. మంగళవారం జగిత్యాల జిల్లా కేంద్రం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజాసంగ్రామ యాత్రలో భాగంగా జగిత్యాల జిల్లాలో రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు బండి



సంజయ్, సిఎం కెసిఆర్, ఎమ్మెల్సీ కవితలపై చేసిన వ్యాఖ్యాలను తీవ్రంగా ఖండించారు. జగిత్యాలలో బిజెపి ప్రజాసంగ్రామ యాత్ర సభ ప్రజలను వెలవెల బోయిందని, జగిత్యాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుండి ఎన్ని నిధులు తెచ్చారో ఎందుకు చెప్పలేదన్నారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలంగాణ జాగృతి ద్వారా తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచ వ్యాప్తంగా తెలిసేలా చేశారన్నారు. గత ప్రభుత్వాలు బతుకమ్మ పండుగను పట్టించు కోలేదని, తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రామాల్లో బతుకమ్మ ఘాటలను నిర్మించి బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. నిత్యం వ్యక్తిగత ఆరోపణలు చేయడం తప్పా అభివృద్ధి గురించి మాట్లాడడం బిజెపి నాయకులను తెలియదన్నారు. ఎమ్మెల్సీ కవిత పులిబిడ్డనే అని, సిబిఐ అధికారులు 7 గంటల పాటు విచారణ చేసిన సహకరించారన్నారు. టిడిపికి చెందిన రాజ్యసభ సభ్యులు సిఎం రమేష్, సుజనాచౌదరిపై కేసులు పెట్టిన తర్వాత వారు బిజెపిలో చేరితే కేసుల గురించి పట్టించుకోవడం లేదని, బిజెపితో ఉంటే ఓ నీతి లేకుంటే అవినీతా అని ప్రశ్నించారు. వచ్చి 8 ఏళ్లు అవుతున్న కరీంనగర్-జగిత్యాల రహదారి అభివృద్ధికి ఎందుకు నిధులు తీసుకురావడం లేదో సమాధానం చెప్పాలన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సిఎం కెసిఆర్ సంక్షేమ పథకాలు అమలు చేస్తూ, అభివృద్ధి చేస్తున్నారన్నారు. బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గట్టు సతీష్, పట్టణ బిఆర్ఎస్ మైనార్టీ అధ్యక్షుడు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, మండల పార్టీ అధ్యక్షుడు రమేష్, బాల ముకుందం, యూత్ అద్యక్షుడు కత్రోజు గిరి, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆలోచన విధానాన్ని అమలు చేయాలి

**కళ్యాణలక్ష్మితో పాటు ఇల్లు నిర్మించుకునేందుకు**
**రూ.5 లక్షలు మంజూరు చేయాలి**
**గుల్లపేటలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి**

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

ప్రభుత్వాలు అంబేద్కర్ ఆలోచన విధానాన్ని అమలు చేసినప్పుడే ఆయనకు నిజమైన నివారిణి అర్పించినట్లు అవుతుందని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల రూరల్ మండలం గుల్లపేట్ గ్రామంలో మంగళవారం అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గుల్లపేట గ్రామంతో తనకు నాలుగు దశాబ్దాల అనుభంధం ఉందని, ఇక్కడి ప్రజల అండ మర్చిపోలేనని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన సంక్షేమ భావన స్పూర్తితోనే నేడు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని అన్నారు. రాజ్యాంగంతోనే ప్రపంచ దేశాల్లో భారతదేశానికి ప్రత్యేక స్థానం లభించిందన్నారు. రాష్ట్రాల ఏర్పాటు సరిహద్దుల అంశాన్ని కేంద్రం పరిధిలో ఉంచడంతోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైంద న్నారు. ఉమ్మడి రాష్ట్రంలో హక్కులు పొందలేక పోతున్నామని, తెలంగాణ కోసం ఉద్యమించి రాష్ట్రం సాధిస్తే మెరుగైన ఫలితాలు సౌకర్యాలు లభిస్తాయని ఆశిస్తే నిరాశే ఎదురవు తోందన్నారు. ఎస్సీల జనాభాకు అనుగుణంగా నిధులు కేటాయించాలని రాజ్యాంగంలో నిర్దేశించ డంతోనే నిధులు కేటాయిస్తున్నారని, కేటాయించిన నిధులను అభివృద్ధి కోసం వెచ్చించకుండా దారి మళ్లిస్తున్నారని అన్నారు. 50వేల కోట్లు కేటాయిస్తే కేవలం 20 వేల కోట్లు మాత్రమే వెచ్చించారని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. మరో 30 కోట్లు దారి మళ్లించారని, ఇందిరాగాంధీ పాలనలో



భూమి సేకరించి ఇందిరమ్మ ఇల్లు నిర్మించామన్నారు. గ్రామీణ నిరుపేదలకు ఉపాధి కల్పించేందుకు జాతీయ ఉపాధి హామీ పనిచట్టం ప్రవేశపెట్టామన్నారు. రైతుతో పాటు రైతు కూలికి కూడా రైతు బీమా వర్తింపజేయాలని, ఉమ్మడి రాష్ట్రంలో గల్ఫ్‌లో చనిపోయిన కార్మికుల కుటుంబాలకు లక్ష రూపాయలు పరిహారంగా ఇచ్చేవాళ్లమని, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత పరిహారం 5 లక్షలు ఇస్తామని మరిచారని ఎమ్మెల్సీ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపితోనే అభివృద్ధి సాధ్యం

**జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్**

*బెజ్జూర్ ,ప్రభాతవార్త :*

బెజ్జూర్ మండల కేంద్రంలో మంగళవారం బీజేపి మండల కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షుడు జాడి దిగంబర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడిగా ఎన్నికైన దిగంబర్‌ను పార్టీ నాయకులు, కార్యకర్తలు సన్మానించారు. అనంతరం బీజేపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ బీజేపి కార్యకర్తలుగా ప్రతీ ఒక్కరు గర్వపడాలని, ప్రపంచంలో ఏ పార్టీకి లేనంత మంది 17 కోట్ల కార్యకర్తలు ఉన్న ఏకైక పార్టీ బీజేపి అని, దేశం కోసం, ధర్మం కోసం స్వచ్ఛందంగా అభివృద్ధే లక్ష్యంగా అవినీతి పాలన అంతమే లక్ష్యంగా పనిచేసే పార్టీ బీజేపి అని, భారతదేశ వార్షిక బడ్జెట్ 9లక్షల కోట్ల నుండి 39.05 లక్షల కోట్లకు తెచ్చిన ఘనత మన ప్రధాని నరేంద్రమోదిదని అంతే గాకుండా భారత దేశ రక్షణ వ్యవస్థను పటిష్టం చేసి పొరుగు దేశాలకు ప్రపంచలో జి-20 దేశాలకు అధ్యక్షత వహిస్తుందని అన్నారు.




## ఆటోలో ప్రసవం

*గంగారం, డిసెంబర్ 13, ప్రభాతవార్త*

పురుటి నొప్పులతో ఆసుపత్రికి ఆటోలో వెళుతున్న మహిళ అదే ఆటోలో సుఖ ప్రసవం పొందిన సంఘటన మంగళవారం గంగారం మండలంలో చోటు చేసుకుంది. ప్రసవం తర్వాత తల్లిబిడ్డ క్షేమంగా ఉండడంతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని పోనుగొండ్ల గ్రామానికి చెందిన గర్భిణి ఈసం కావేరికి మంగళవారం పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు ఆమెను ఆ గ్రామ ఆశ కార్యకర్త సాయంతో ప్రసవం కోసం కోమట్లగూడెం పిహెచ్‌సికి తరలించారు. ఆ సమయంలో ఆసుపత్రిలో వైద్యాధికారి అందుబాటులో లేకపోవడం, కావేరికి నొప్పులు ఎక్కువ కావడంతో స్టాఫ్‌నర్స్ యాకలక్ష్మి వెంటనే ఆమెను గంగారం పిహెచ్‌సికి తరలించే ప్రయత్నం చేసింది. సమయానికి అంబులెన్స్ అందుబాటులో లేకపోవడంతో ఓ ఆటోలో తీసుకువెళుతుండగా మార్గ మధ్యంలో కావేరికి నొప్పులు మరింత ఎక్కువయ్యాయి. దీంతో ఎఎన్ఎం వెంకటలక్ష్మితో కలిసి స్టాఫ్‌నర్స్ యాకలక్ష్మి సమయస్ఫూర్తితో కావేరికి ప్రసవం చేసింది. ఈ సాధారణ ప్రసవంలో కావేరి పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. తల్లీ, బిడ్డ క్షేమంగా ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సమయస్ఫూర్తితో వ్యవహరించి సాధారణ ప్రసవం చేసిన వైద్య సిబ్బందిని స్థానికులు అభినందించారు.



## సమాజ సేవకు ఉత్తమ అవార్డు

**- ఇరుగు సతీష్‌కు పురస్కార అవార్డును ఇస్తున్న మానవహక్కుల సభ్యులు**

*మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 13, ప్రభాతవార్త:*

ప్రపంచ మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 10న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నెల్లూరి జిల్లాలో మహబూబాబాద్ జిల్లాకు చెందిన మానవ హక్కుల సంఘం వర్కింగ్ చైర్మన్ ఇరుగు సతీష్‌కు సమాజ సేవ ఉత్తమ పురస్కార అవార్డును సంఘ జాతీయ నాయకులు అందించారు. ఈ సందర్భంగా జిల్లాకు చెందిన ప్రపంచ మానవ హక్కుల సంఘం సభ్యులతో పాటు సామాన్య ప్రజలు సతీష్‌ను సన్మానించడంపై హర్షం వ్యక్తం చేశారు.



## వాహనాలకు సరియైన పత్రాలు కలిగి ఉండాలి

*స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు13 ప్రభాతవార్త :*

మద్యం తాగి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేయడం ఖాయమని ఎస్ఐ శ్రావణ్‌కుమార్ హెచ్చరించారు. మంగళవారం మండలంలోని నమిలిగొండ గ్రామంలో ఆయన వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలో వాహనాల యొక్క డాక్యుమెంట్లను పరిశీలించారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ డాక్యుమెంట్ సరిగా లేని వాటిని అలాగే వేరే వారి దగ్గర వాహనం కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ మార్పు చేసుకోలేని వాటిని గుర్తించి సీజ్ చేయడం జరుగుతుందని అన్నారు. అలాగే మద్యం తాగి వాహనాలు నడిపితే వారిపై కేసునమోదు చేయడం జరుగుతుందన్నారు. కావున ప్రతీ వాహనదారుడు వాహనానికి సంబంధించి అన్ని పత్రాలు కలిగి ఉండాలని, ముఖ్యంగా డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలని, బైక్‌నడిపేవారు హెల్మెట్ తప్పకుండా ధరించాలని తెలియచేశారు. కార్యక్రమంలో ఏఎస్ఐ రవీందర్, హెడ్‌కానిస్టేబుల్ మగ్దుం, కానిస్టేబుల్ రవిప్రసాద్, ఖాజాపాషా, దేవరాజ్, మోహన్, అనిల్ పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా సిబ్బందిపనిచేయాలి



## జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా సిబ్బంది పనిచేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ మినీకాన్ఫరెన్స్ హాల్‌లో గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులపై అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటూ అధిక నిధులు కేటాయిస్తుందన్నారు. అందులో భాగంగా గ్రామాల్లో ప్రతి వీధిలో విద్యుత్ పొదుపు చర్యల్లో భాగంగా ఎల్‌ఈడీ బల్బులు బిగించే కార్యక్రమం నిర్వహిస్తుందని తెలిపారు. జిల్లాలో రెడ్కో నిబంధనల మేరకు బల్బులు సరఫరా చేయాలని, గ్రామాల్లో ప్రతి వీధుల్లో ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం బిగించాలని ఈనెల 20వ తేదీలోపు పెండింగ్ పనులను పూర్తిచేయాలని ఆదేశించారు. జిల్లాకు కేటాయించిన లక్ష్యం పూర్తి చేయుటకు మండలపంచాయతీ అధికారులు సంబంధిత సిబ్బందితో కోఆర్డినేషన్ చేసుకుంటూ పనులను పర్యవేక్షించి వెంటనే పూర్తి చేయాలన్నారు. గ్రామాల వారీగా షెడ్యూల్ కేటాయించి దాని ప్రకారం విధులు నిర్వహించాలని కలెక్టర్ అన్నారు. ఈ పనులపై ప్రత్యేక బృందం ఎప్పటికప్పుడు పరనయవేక్షించి నివేదిక సమర్పించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని సంబంధిత సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో ఎన్‌పీడీసీఎల్ ఎస్‌ఈ వేణుమాధవ్, డీపీవో వసంత, డీఎల్‌పీవో ప్రార్థసారథి, సంబంధిత రెడ్కో సిబ్బంది మహేందర్‌రెడినడ, హరిగోపాల్, జిల్లాలోని మండల పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో జాప్యం జరగొద్దు

## అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కె. శశాంక



**మహబూబాబాద్, డిసెంబర్ 13, ప్రభాతవార్త:**
అధికారులు అభివృద్ధి పనుల్లో జాప్యం చేయకుండా త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని రామచంద్రాపురంలో నిర్మిస్తున్న వైకుంఠధామం, రైల్వే స్టేషన్ సమీపంలో నిర్మిస్తున్న కూరగాయల మార్కెట్ నిర్మాణం, సిగ్నల్ కాలనీ ప్రాంతంలో రోడ్లు, భవనాల శాఖ కార్యాలయం వద్ద నిర్మిస్తున్న పాతబస్తీ దావఖానా, కలెక్టర్ కార్యాలయం వెనుక నిర్మిస్తున్న వైకుంఠధామ నిర్మాణ పనులను అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్‌తో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో వివిధ ప్రాంతాలలో నిర్మాణాలు జరుగుతున్న అభివృద్ధి పనులలో అధికారులు నిర్లక్ష్యం చూపకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. కలెక్టర్ వెంట మున్సిపల్ చైర్మన్ డా॥ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, కమీషనర్ ప్రసన్న రాణి, రంజిత్, డీఈ ఉపేందర్, తహశీల్దార్ నాగభవాని, వార్డు కౌన్సిలర్ మార్నేని వెంకన్న, తదితరులు ఉన్నారు.

# ప్రణాళికాబద్ధంగా ధాన్యం కొనుగోలు చేయాలి

## జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య

**ములుగు, డిసెంబర్ 13, ప్రభాతవార్త :**
జిల్లాలో ప్రణాళికాబద్ధంగా ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య అన్నారు. కలెక్టర్ తన ఛాంబర్లో అదనపు కలెక్టర్ వై.వి గణేష్ తో కలిసి వానాకాలం 2022-23 సంవత్సరానికి సంబంధించి ధాన్యం కొనుగోలు పై సంబంధిత అధికారులతో మంగళవారం సమీక్షించారు. రైతులు పండిస్తున్న ధాన్యాన్ని మద్దతు ధరపై ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని జిల్లాలో నవంబర్ మాసం ధాన్యం సరఫరా జరుగుతుంని, వీటిని ఎప్పటికప్పుడు కొనుగోలు చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసామని కలెక్టర్ అన్నారు. జిల్లాలో 1 లక్ష 20 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడానికి అవసరమైన ఏర్పాట్ల పూర్తి చేసామని తెలిపారు. ధాన్యం కొనుగోలు కోసం అవసరమైన గన్నీ బ్యాగులు అందుబాటులో ఉంచాలని సూచించారు. గతంలో మాదిరిగా వానాకాలం సీజన్‌లో సైతం 170 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏరాప్టు చేశామని కలెక్టర్ తెలిపారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన మేర టార్పాలిన్‌లు, గన్నీ బ్యాగులు, తేమ శాతం యంత్రాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఇప్పటి వరకు 8977 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. మార్కెట్ కు ధాన్యం తీసుకుని వచ్చే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ధాన్యం నాణ్యత, తదితర అంశాల పట్ల పాటించాల్సిన నియమాలపై రైతులకు విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ సూచించారు. వాతావరణంలో మార్పులు వస్తున్నాయని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో సివిల్ సప్లై ఆఫీసర్ టి. అరవింద్ రెడ్డి, డిఎంసిఎస్‌సి పి. రాములు, మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు కాట్రగడ్డ సతీష్ కుమార్, కార్యదర్శులు వాసుదేవ రెడ్డి, ఆరె విజేందర్ పాల్గొన్నారు.



# శిథిలావస్థలో నేరేడుపల్లి వైకుంఠధామం..!

## పునరుద్ధరించే అవకాశం ఉందా..?




**శాయంపేట, డిసెంబరు 13 ప్రభాతవార్త :**
గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తున్నా.. అధికారుల బాధ్యతారాహిత్యం.. కాంట్రాక్టర్ల అవినీతి మూలంగా అనుకున్న లక్ష్యం నెరవేరడంలేదు. శాయంపేట మండలం నేరేడుపల్లి గ్రామంలో జాతీయ ఉపాధిహామీ పథకంలో భాగంగా వైకుంఠధామం నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.12లక్షల నిధులను మంజూరు చేసింది. దాంతో కాంట్రాక్టరన 2018లో పనులు ప్రారంభించి 2021లో పూర్తిచేశాడు. కానీ ఇంతవరకు బాగానే ఉంది.. వైకుంఠధామం ప్రారంభించి సంవత్సరం కాలం గడవకముందే అక్కడ నిర్మించిన గదుల గోడలకు బీటలు ఏర్పడటంతో వైకుంఠధామం నిర్మించిన ఏడాదిన్నర కాకముందే శిథిలావస్థకు చేరడంపట్ల ప్రజలు మండిపడుతున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోపాటు కాంట్రాక్టర్ నాణ్యతా ప్రమానాలు పాటించలేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# మూడు రోజుల్లో నివేదికను సమర్పించాలి



**నర్సంపేట, డిసెంబర్ 13, ప్రభాతవార్త**
జిల్లాలో జరుగుతున్న పోడు భూములు సర్వే వివరాలను మూడు రోజులలో సమర్పించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. మంగళవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో పోడు భూములపై సంబందిత అధికారులతో సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పోడు భూముల సర్వేను పారదర్శకంగా పూర్తి చేయాలని మూడు రోజులలో గ్రామ సభల నిర్వాహణ చేపట్టి నివేదికలపై సమీక్షా నిర్వహించాలని అదేవిధంగా డివిజన్ లెవల్ కమిటీ నివేదికలను అప్పజెప్పాలన్నారు.

నర్సంపేట డివిజన్‌లోని ఖానాపురం, నల్లబెల్లి, నర్సంపేట, నెక్కొండ మండలాలకు సంబందించిన ఆర్జిదారులు మన జిల్లా కాకుండా వేరే జిల్లాలో ఉన్నటువంటి భూముల వివరాలను నేటి వరకు మ్యానిఫేస్టో ఇవ్వాలని సంబందిత ఎంపిడివోలను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ అశ్వినితానాజీవాకాడే, డీఎఫ్‌వో అర్పణ, స్థానిక ఆర్డీవో శ్రీనివాసులు, డిటిడీవో ఎస్‌కే.జహిరోద్దిన్, ఎఫ్‌ఆర్వో రమేష్, తహసీల్దార్ రాంమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# భూదందాపై మొదలైన సర్వే

## వార్త ప్రభావం...

**చెన్నారావుపేట, డిసెంబర్ 13, ప్రభాతవార్త**
గుట్టు చూప్పుడుగా కొనసాగుతున్న భూదందాపై ఎట్టకేలకు రెవిన్యూ అధికారులు ముందుకు వచ్చారు. చెన్నారావుపేటలో గుట్టు చప్పుడుగా సాగుతున్న భూ దందా అంటూ మూడు రోజులు క్రితం వార్త దినపత్రికలో ప్రత్యేక కథనం వచ్చిన విషయం తెలిసిందే. ఈ మేరకు తహసీల్దార్ బన్సీలాల్ ఆదేశాల మేరకు సర్వే చేపట్టారు.

ఈ మేరకు ఆర్‌ఐ స్వామి, సర్వేయర్ విద్యశ్రీల ఆధ్వర్యంలో చెన్నారావుపేట గ్రామ సమీపంలో ప్రధాన రహదారి చెంతనే చేపట్టిన వెంచర్లో సర్వే కొనసాగించారు. అసైన్డ్ భూమి ఉన్నటువంటి సర్వే నెంబర్లను గుర్తించి వారు సర్వే వేగవంతంగా చేపట్టారు.

సుమారు 15 గుంటల అసైన్డ్ భూమిని గుర్తించేంత వరకు మరో రెండు రోజుల పాటు సర్వే కొనసాగుతుందని వారు పేర్కొన్నారు. ఏదేమైనా భూదందాపై రెవిన్యూ అధికారులు స్పందించి సర్వే చేపట్టడం పట్ల పలువురు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇట్టి సర్వే కార్య క్రమంలో వీఆర్ఏలు బొల్లెపెల్లి మహెందర్, పడిదెం శ్రీనివాస్, పడిదెం సునీల్ తదితరులు పాల్గొన్నారు.


వార్త

చెన్నారావుపేటలో గుట్టు చప్పుడుగా సాగుతున్న భూదందా

8లో..

# వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డులో స్థానం దక్కించుకున్న గుగులోతు కిషన్ నాయక్

(మొదటి పేజీ తరువాయి..)

మహబూబాబాద్ జిల్లా, బాబూనాయక్ తండాకు చెందిన సామాజిక ఉద్యమకారుడు, ప్రభుత్వ ఉపాధ్యాయుడు, తెలంగాణ గిరిజన సామాజిక చైతన్య వేదిక అధ్యక్షులు గుగులోతు కిషన్ నాయక్‌ను వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డు అవార్డును బహుకరించారు. మంగళవారం జిల్లా కేంద్రంలో రాష్ట్ర గిరిజన మహిళా శిశు సంక్షేమ శాఖామంత్రి సత్యవతి రాథోడ్ చేతుల మీదుగా గుగులోతు కిషన్ నాయక్ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కిషన్ నాయక్ అంబేద్కర్ పూలే స్ఫూర్తితో పేదలకు, విద్యార్థులకు, అనాధలకు, వృద్ధులకు సేవలు చేస్తూ అనేక పాఠశాలలో పలకలు, పుస్తకాలు పంపిణీ చేస్తూ మూఢ నమ్మలకు వ్యతిరేకంగా నిరక్షరాస్యతను నిర్మూలించుటకు అక్షరాస్యత కార్యక్రమాలు నిర్వహిస్తూ మద్యపాన వ్యతిరేక సదస్సును, బాల్య వివాహాల వ్యతిరేక ఉద్యమాలు చేస్తూ వివిధ తండాల స్థితిగతులపై అధ్యయనం చేసి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారన్నారు. అదేవిధంగా వారు చేస్తున్న సేవలను గుర్తించి వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డు అవార్డు రావడం పట్ల ప్రజా సంఘాల నాయకులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లంబాడ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు బోడ సురేష్, భూక్య వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.